మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 107 | కర్నూలు | శనివారం 30-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

పోలవరం అడవుల్లో పులి సంచారం

అధికారులను అప్రమత్తం చేసిన పవన్

అమరావతి,మే29(శ్రీచక్ర) : పోలవరం అడవుల్లో పులి సంచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పులి కదలికలు గుర్తించిన అధికారులు, పులి సమీప గ్రామాల వైపు సంచరిస్తోందని వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హనుమాన్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ శాఖకు స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు హనుమాన్ బృందాలను పంపాలని కూడా సూచించారు. చికిలింత పంచాయతీ పరిధిలోని ఒక పశువుల పాకపై పులి దాడి చేయగా, ఈ ఘటనలో 9 దూడలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అలాగే అడవికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో కూడా పశువులపై దాడి జరిగినట్లు వెల్లడించారు. పులి సంచారంపై ఆధునిక సాంకేతికతతో నిఘా ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర అప్రమత్తత కొనసాగించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. మొత్తం ఆపరేషన్‌పై స్వయంగా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనాస్థలికి పంపాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పులి సంచారం ఉన్న గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, ప్రజలు అనవసరంగా అడవుల్లోకి వెళ్లకూడదని హెచ్చరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పశువులను అడవి సమీపంలో కట్టివేయకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని చెప్పారు. బాధిత రైతులకు తక్షణ పరిహారం అందించామని, త్వరలో పూర్తి పరిహారం చెల్లిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

మహానాడు 2026 విజయం..

మీ అందరికీ అంకితం: మంత్రి లోకేశ్

అమరావతి, మే 29(శ్రీచక్ర) : తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు 2026 విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం స్పందించారు. మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో తాను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని ఆయన వివరించారు. ఈ మహానాడు ఘన విజయం టీడీపీ టీం కృషి అని స్పష్టం చేశారు.సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు.గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు.స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం.. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం అని మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. కార్యకర్తలే అధినేత నినాదాన్ని పార్టీ జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రెండు రోజుల మహానాడుకు ఒక్క మైటీడీపీ యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు అని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతికసిబ్బంది, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది మీ విజయం అని మంత్రి లోకేశ్ వెల్లడించారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు.

వందేమాతరంపై మళ్లీ రగడ..

కేరళ గవర్నర్ అసంతృప్తి

తిరువనంతపురం(శ్రీచక్ర) : కేరళ రాజకీయాల్లో మరోసారి 'వందేమాతరం'పై వివాదం చోటుచేసుకుంది. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలనలో అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో 'వందేమాతరం' గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటాకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు.కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ 'వందేమాతరం' గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసిందే పాడాల్సి ఉంటుందని అన్నారు. గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు' అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తో తాను ఇప్పటికే మాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు.కాగా, ప్రభుత్వ విధానాలపై గవర్నర్ శుక్రవారంనాడు ప్రసంగించిన సమయంలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థో ఇది లోక్‌భవన్, గవర్నర్‌ను అవమానపరచడమేనని పేర్కొంది. గవర్నర్ ఎప్పుడు హాజరైనా జాతీయగేయం వందేమాతరాన్ని పూర్తి స్థాయిలో వినిపించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత, కాలకూట్టం ఎమ్మెల్యే వి.మురళీధరన్ తెలి పారు.

నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

వారిని కఠినంగా శిక్షించి తీరుతాం

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ,మే29(శ్రీచక్ర) నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యూజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్నపత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్-ట్రాక్ కోర్టులలో విచారిస్తామని.. తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నారు.నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఓ నేషనల్ మీడియా టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నీట్ యూజీ పేపర్ లీక్ అయిందని అంగీకరిస్తున్నాను. ఎన్‌టీఏ విఫలమైంది. ఒప్పుకుంటున్నానని పేర్కొన్నారు. వైద్య ప్రవేశ పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తున్న విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికి మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. పేపర్ లీకేజీలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎస్ఈ మూల్యాంకన వ్యవస్థలో ఓఎస్ఎంకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. వాటిని ప్రస్తుతం ఐఐటీ నిపుణుల సహాయంతో పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీబీఎస్ఈ ఉపయోగించే పేమెంట్ గేట్‌వే విదేశీ హ్యాకర్ల నుంచి జరిగిన సైబర్‌దాడికి గురైందని హాట్‌కామెంట్స్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, వ్యవస్థను బలోపేతం చేయడంలో సీబీఐ సైబర్ బృందం సీబీఎస్ఈకి సహకరిస్తోందని తెలిపారు.11 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే తమ జవాబు పత్రాల కాపీలను పొందగా.. కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని.. ప్రక్రియను మెరుగుపరచడానికి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

మంత్రి చొరవతో 120 ఏళ్ల సమస్యకు చెక్..

515 కుటుంబాలకు భారీ ఊరట

అమరావతి, మే 29:(శ్రీచక్ర) ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 120 ఏళ్లుగా కొనసాగుతున్న గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు గ్రామ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, శతాబ్ద కాలంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న గ్రామాన్ని ఆ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని 515 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వివరాల్లోకి వెళితే.. క్రీ.శ.1134 నుంచే వట్టిచెరుకూరు గ్రామం ఉనికిలో ఉన్నట్లు వెల్లడైంది. 1931 నుంచే ఈ ఊరు గ్రామపంచాయతీగా కొనసాగుతూ వస్తోంది. గ్రామస్థులు అప్పటి నుంచే పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, 2006లో జరిగిన ఆర్ఎస్ఆర్ నమోదులో పొరపాటున గ్రామాన్ని 'ఊరి ముందరి చెరువు'గా పేర్కొన్నారు. అనంతరం 2008లో రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ(1)(బి) కింద మొత్తం గ్రామాన్ని నిషేధిత జాబితాలో చేర్చారు.దీంతో గ్రామస్థులు తమ భూములను కొనుగోలు, విక్రయాలు చేయలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామస్థుల వినతిపై స్పందించిన మంత్రి అనగాని సత్యప్రసాద్, సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ల విస్తరణ

కొత్తగా మరో ఆరు ప్లాంట్ల ఏర్పాటు

పురపాలక మంతంరి నారాయణ వెల్లడి

విజయవాడ,మే29(శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులో 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఎ÷-లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ఎ÷-లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం. ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. విజయవాడలో ఉన్న ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.9.45 కోట్లతో ఉన్నతీకరిస్తోంది. మొత్తం ఐదు ప్లాంట్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులు. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపకల్పన చేశాం. ఒక్కో నూతన ఎ÷-లాంట్‌కు రూ.12.60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందుకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూర్చనున్నారు. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తాం. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా కీలక అడుగు వేశాం. డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించేందుకు సీబీజీ ఎ÷-లాంట్లు దోహదపడతాయి. పట్టణ ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రాజెక్టుగా సీబీజీ ఎ÷-లాంట్లు ఉపయోగపడతాయి.

కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక

అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే29(శ్రీచక్ర) : 'స్వచ్ఛ గోదావరి- పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు.

సంపాదకీయం

అమెరికాకు భారత్ స్వీట్ వార్నింగ్

అమెరికా ముందు వంగిపోయాడు. అమెరికా ముందు లొంగిపోయాడు. అమెరికా చెబితే భయపడిపోయాడు.. ఇదిగో ఇలా సాగిపోతుంటాయి నరేంద్ర మోడీ గురించి రాహుల్ గాంధీ చేసే విమర్శలు. కానీ రాహుల్ గాంధీ.. మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. ఈ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చారు. భారత్ అంటే చాలు తల ఎగిరిసే దేశాలను సైతం కాళ్ళ కిందికి తెచ్చుకున్నారు. అందువల్లే అది నచ్చని రాహుల్ గాంధీ.. ఇంకా మిగతా నాయకులు నరేంద్ర మోడీ మీద విమర్శలు చేస్తుంటారుఅమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబియో ఇండియాకు వచ్చారు. ఇక్కడ రెండు రోజులపాటు ఉన్నారు. రకరకాల సమావేశాలలో పాల్గొన్నారు. కనీసం ఆయనకు ఇండియన్ గవర్నమెంట్ మామూలు వెల్కమ్ కూడా చెప్పలేదు. సిఐ స్థాయి పోలీసు అధికారులతో ఆయనకు వెల్కమ్ చెప్పించింది. ప్రధానమంత్రి వెళ్లలేదు. విదేశాంగ శాఖ మంత్రి కూడా వెళ్లలేదు. ఆ శాఖలో పనిచేసే అధికారులు కూడా వెళ్లలేదు. కేవలం అమెరికా దౌత్య విభాగంలో పనిచేసే వారు మాత్రమే వెళ్లారు. రూబియోకు స్వాగతం పలికారు.భారతదేశం నుంచి వచ్చిన ఈ నిరసనను అమెరికా అంచనా వేయలేదు. రూబియో అయితే అలానే షాక్ లో ఉండిపోయాడు.. పైగా రూబియో కు ఇండియన్ ఫారిన్ మినిస్టర్ జై శంకర్ కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చాడు.. వెనిజులా నుంచి మొదలు పెడితే రష్యా వరకు ప్రపంచంలో ఎక్కడ తక్కువ ధరలో చమురు లభిస్తే అక్కడ కొంటాం. ప్రతి దేశంతో బలమైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తాం. మా మీద పెత్తనం సాగిస్తే అంత గట్టిగా బదులు చెబుతామని" జై శంకర్ చెప్పడంతో రూబియో కు చెమటలు పట్టాయి. చివరికి మన దేశాన్ని వీడి అమెరికాకు వెళ్తున్న సమయంలో కూడా ఆయనకు ఘనమైన వీడ్కోలు లభించలేదు. వీడ్కోలు సమయంలో కూడా సిఐ స్థాయి అధికారితోనే భారత్ సెండాఫ్ ఇచ్చింది. కనీసం మన దేశంలో ఉన్నప్పుడు కూడా చెప్పుకునే స్థాయిలో గౌరవ మర్యాదలు ఇవ్వలేదు భారత్. ఇటీవల కాలంలో ట్రంప్ భారత్ మీద రకరకాల వ్యాఖ్యలు చేశాడు. అందువల్లే భారత్ ఇలా రివెంజ్ తీర్చుకుంది. సింపుల్గా చెప్పాలంటే.. ఇప్పుడు అమెరికా పాకిస్తాన్ కు వంత పాడుతోంది. అమెరికా చరిత్రలో పాకిస్తాన్ ఫేవర్ గా ఉన్న ట్రంప్ లాంటి అధ్యక్షుడిని ఇంతవరకు ప్రపంచం చూడలేదు. ఆ మధ్య మునీర్ పాకిస్తాన్ వెళ్ళాడు. ఏవో రంగురాళ్ల బాక్సులు ఇచ్చాడు. దానికి ట్రంప్ ఆనందం వ్యక్తం చేశాడు. ఇంకేముంది పాకిస్తాన్లో పెట్టుబడులు పెడతాం.. భారీగా తవ్వకాలు జరుపుతాం అని ప్రకటనలు చేశాడు. కానీ ఇంతవరకు ఊదు కాలింది లేదు. పీరి లేచింది లేదు.ఇదే అమెరికా ఇప్పుడు భారత్ మీద రకరకాలుగా మాట్లాడుతోంది. అమెరికాలో భారత్ నుంచి వచ్చిన వారు అక్రమంగా ఉంటున్నారని.. అమెరికా దేశస్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని.. చీప్ లేబర్గా పనిచేస్తున్నారని.. ఇలా రకరకాల విమర్శలు చేస్తున్నారు . ఆమధ్య అమెరికాలో ఒక రాష్ట్రానికి సంబంధించిన సేనేటర్ ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయం గురించి లేకి వ్యాఖ్యలు చేశాడు. అమెరికా వీసాల కోసం గుడికి వెళ్లి రకరకాల పనులు చేస్తారని.. చివరికి బ్లాక్ మ్యాజిక్ కూడా చేపడతారని మండిపడ్డాడు. దీనిపై మన దేశ వ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతమైన విమర్శలు వచ్చాయి. ఇది కేవలం ఎగ్జాంపుల్ మాత్రమే.అప్పట్లో ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడు అయినప్పుడు.. అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఓట్ల కోసం ట్రంప్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా చేశాడు. నరేంద్ర మోడీని అమెరికాకు పిలిపించుకొని హౌడీ మోడీ అనే ప్రోగ్రాం నిర్వహించాడు. దానికంటే ముందు ఇంకా రకరకాల కార్యక్రమాలు జరిపాడు. అటువంటి ట్రంప్ ఇప్పుడు భారత్ అంటేనే మండిపడుతున్నాడు. మధ్యమధ్యలో రంగస్థల నాటక కళాకారుడిగా మోడీ అంటే ఇష్టం.. మోడీ నాకు దగ్గర స్నేహితుడు.. భారత్ అంటే ప్రేమ అంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడు. కానీ వాస్తవంలో మాత్రం వేరే ఉంది.అమెరికాలో స్థిరపడిన భారతీయుల మీద ట్రంప్ ప్రభుత్వం మొదటి నుంచి కూడా ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. ఇకరెండోసారి ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అది మరింత పెరిగింది. ఇటీవల రూబియో ఇండియాకు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడింది. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు తమకు అమెరికానే ఫస్ట్ ఛాయిస్ అంటూ వ్యాఖ్యానించింది. అక్కడే మన విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ఉన్నారు. ఆయన సమయం రాగానే.. సాలిడ్ కౌంటర్ ఇచ్చాడు. మీకు అమెరికా ఫస్ట్ అయితే.. మాకు ఇండియా ఫస్ట్ అంటూ ఓపెన్ గానే కామెంట్ చేశాడు. దీనికి రూబియో ఒకసారిగా షాక్ అయ్యారు. జై శంకర్ నుంచి ఇటువంటి కౌంటర్ వస్తుందని ఊహించలేదు. వాస్తవానికి జై శంకర్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్ట్రీ అయిన తర్వాత ఇండియా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫారిన్ పాలసీలు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా విషయంలో భారత్ ఏ మాత్రం తగ్గడం లేదు. తాజా పరిణామం కూడా దానిని నిరూపించింది. జై శంకర్ సాలిడ్ కౌంటర్ ఇవ్వడంతో అమెరికాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.ఇటీవల గ్రీన్ కార్డ్ విషయంలో కూడా అమెరికా లేనిపోని షరతులు విధించింది. దీంతో అమెరికా నిపుణులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. గ్రీన్ కార్డుల విషయంలో అమెరికా ఇలాంటి విధానాలకు పాల్పడతాయి వైద్యరగం నుంచి మొదలు పెడితే టెక్నాలజీ వరకు నిపుణులు మొత్తం స్వదేశాలకు వెళ్ళిపోతే అప్పుడు అమెరికా పరిస్థితి బిచ్చం ఎత్తుకునే స్థాయికి దిగజారుతుంది. అదే గనుక జరిగితే అమెరికా ప్రపంచ ఆర్థిక శక్తి జాబితా నుంచి పక్కకు తప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే చైనా సవాల్ విసురుతోంది. తయారీ రంగంలో సూపర్ శక్తిగా ఎదిగింది.

బస్సుల్లో సమిష్టి ప్రయాణం చేసిన జిల్లా అధికారులు

"వన్ మంత్ – ఫోర్ విజిట్"లో ఇంధన పొదుపుకు వినూత్న చర్యలు

ఇంధన వినియోగం తగ్గించడంలో నంద్యాల జిల్లా ప్రత్యేక చొరవపే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మే 29 (శ్రీచక్ర); రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ, ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని అందించారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇవ్వడానికి ముందు అధికారులు స్వయంగా ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు తమ వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమీక్షా సమావేశాలు, అధికారిక పర్యటనల సందర్భాల్లో అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెంచేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రీవెన్స్‌ల పరిష్కారంపై శాఖల వారీగా కలెక్టర్ కఠిన ఆదేశాలు

పెండింగ్ ఫిర్యాదుల క్లియరెన్స్‌కు వేగవంతమైన కార్యాచరణ

"వన్ మంత్ - ఫోర్ విజిట్"కు ప్రజల నుండి విశేష స్పందన

ప్రజలకు నేరుగా పరిష్కార పత్రాలు అందజేయాలి : కలెక్టర్ రాజకుమారి

ఆళ్లగడ్డ, మే 29 (శ్రీచక్ర): ప్రజల నుండి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జాప్యానికి తావులేకుండా తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. "వన్ మంత్ ? ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత మూడు వారాలుగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. మొదటి వారం 578, రెండో వారం 524 ఫిర్యాదులు అందగా, ఈ వారం ఇప్పటివరకు దాదాపు 400 ఫిర్యాదులు నమోదయ్యాయని తెలిపారు. మొత్తం మూడు వారాల్లో సుమారు 1500 వరకు గ్రీవెన్స్‌లు అందినట్లు పేర్కొన్నారు. వీటిలో సుమారు 400 సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన పెండింగ్ అంశాలను కూడా చివరి వారంలో పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమన్నారు. మొత్తం 33 శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారుల వారీగా విభజించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం కల్లా ఆయా శాఖల అధికారులు ఆర్డీఓలతో కలిసి సమీక్షా సమావేశాలు నిర్వహించి, ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యలపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యలు పరిష్కారమైన లబ్ధిదారులను నేరుగా పిలిపించి, వెబ్‌ల్యాండ్ ధృవీకరణ పత్రాలు, ఎండార్స్‌మెంట్ కాపీలు తదితర ఆధారాలను వెంటనే అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తులను చిన్నచిన్న కారణాలతో తిరస్కరించకుండా, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖలో 22ఏ డివిజన్లు, డాటెడ్ లైన్స్ క్లియరెన్స్, మ్యుటేషన్లు, రాస్తా సమస్యలు, ఇనాం పట్టా అంశాలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన 'అన్నదాత సుఖీభవ', ఎరువుల లభ్యత వంటి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్, పీడబ్ల్యూడీ, వాటర్ రిసోర్సెస్ శాఖలకు చెందిన మట్టి రోడ్లు, కల్వర్టులు, చిన్న వంతెనల నిర్మాణ ప్రతిపాదనలను త్వరితగతిన ప్రాసెస్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీస్ శాఖ భూ వివాదాలను పెద్దల సమక్షంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష శాఖలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తాగునీరు, డెస్కులు, గ్రౌండ్ లెవెలింగ్ వంటి సమస్యలపై సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ బిల్లుల విడుదల, శానిటేషన్, తాగునీటి సమస్యలు, వైద్యుల కొరత వంటి అంశాలపైనా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా గ్రీవెన్స్‌లను అధికారులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతుందని, వచ్చే వారంలో కొత్త అర్జీల స్వీకరణకు పరిమిత సమయం కేటాయించి, ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సంబంధించిన ఫీల్డ్ విజిట్ ఫోటోలు, లబ్ధిదారుల అభిప్రాయాలను సీఎం డ్యాష్‌బోర్డుకు పంపిస్తామని చెప్పారు. అధికారులు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోందని, అధికారులు సమన్వయంతో పనిచేస్తే జిల్లా అభివృద్ధికి మరింత నిధులు సాధించే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. చివరగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు మరియు అన్ని శాఖల అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

హైవే ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

రాత్రి వేళ ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక నిఘా×రోడ్డు భద్రతపై అధికారులకు కలెక్టర్ రాజకుమారి ఆదేశాలుఆళ్లగడ్డ, మే 29 (శ్రీచక్ర): ఆళ్లగడ్డ పట్టణ పరిసర ప్రాంతాల్లోని జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం ఆళ్లగడ్డ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ చర్యల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్, ప్రాజెక్ట్ మేనేజర్ మదన్‌మోహన్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైవేలపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత డీఆర్ఎస్సీ సమావేశంలో సూచించిన చర్యల అమలుపై అధికారులు సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు సంబంధిం చిన ఫోటోలు, వివరాలను అందించాలని సూచించారు. హైవేలపై రేడియం లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఈ విషయమై గత సమీక్ష సమావేశంలో సూచించినప్పటికీ ఇంకా లైటింగ్ ఏర్పాట్లు పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాల్లో తక్షణమే రేడియం సైన్‌బోర్డులు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైవే పక్కన నిర్మాణంలో ఉన్న కల్యాణ మండప సముదాయాలకు క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అనుమతులు జారీ కావడంపై కలెక్టర్ ప్రశ్నించారు. ప్రజల భద్రతకు భంగం కలగకుండా అన్ని అనుమతులు నిబంధనల ప్రకారమే ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ జాతీయ రహదారుల వెంట వాహనాలు నిర్లక్ష్యంగా నిలిపివేయడం, అనధికారికంగా ఏర్పడుతున్న దాబాలు కూడా ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని... ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు ఇప్పటికే కొన్ని అనధికార దాబాలను మూసివేసినట్లు తెలిపారు. ఈ తరహా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. తిరుపతి వైపు నుంచి వచ్చే వాహనదారులు రాత్రి వేళల్లో నిద్రమత్తులో ప్రయాణించడం, రాంగ్ రూట్‌లో రావడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని నేషనల్ హైవే పిడి వివరించారు. ఈ నేపథ్యంలో హైవేలపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్డు – హైవే కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు, తగినంత లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కొన్ని పనులు కోర్టు పరిధిలో ఉన్న కారణంగా నిలిచిపోయినట్లు పీడీ కలెక్టర్‌కు వివరించారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అర్హులైన అందరికీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మే 29 (శ్రీచక్ర): అర్హులైన అందరికీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అన్నదాత సుఖీభవ తదితర సూపర్ సిక్స్ పథకాల అమలు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "తల్లికి వందనం" పథకం కింద లబ్ధి పొందుతున్న తల్లిదండ్రులు, విద్యార్థుల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. లబ్ధి అందని విద్యార్థులు, తల్లిదండ్రుల వివరాలను గుర్తించి, అందుకు గల కారణాలను "రిమార్క్స్" కాలమ్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పథకం అమలులో ఎంత శాతం మంది కవర్ అయ్యారు, ఇంకా ఎంత శాతం మంది కవర్ కావాల్సి ఉందనే వివరాలను కూడా నివేదికలో పొందుపరచాలన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థి, ప్రతి తల్లికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యాశాఖకు సంబంధించిన సమగ్ర గణాంక వివరాలు, పాఠశాలల మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు, ఉద్యోగుల వివరాలు, పాస్ శాతం, అందుబాటులో ఉన్న కోర్సులు తదితర విద్యా రంగానికి సంబంధించిన పూర్తి స్థాయి సమాచారాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ సర్వ శిక్ష అభియాన్ మరియు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాధించిన లక్ష్యాలు, లోపాల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు.స్త్రీ శక్తి'' పథకం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు ప్రయోజనం పొందారు, దీనివల్ల ఎంత మేర వ్యయం జరిగిందనే వివరాలను డేటా రూపంలో సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో ఇన్‌స్టాల్‌మెంట్ వారీగా ఎంతమంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యిందనే వివరాలను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే జమ కాని రైతుల వివరాలు, అందుకు గల కారణాలను కూడా నివేదికలో పొందుపరచాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కు సంబంధించి జిల్లాలో ఎన్ని రకాల పెన్షన్ లను అందిస్తున్నాం, విభాగాల వారీగా ఎంతమందికి పెన్షన్ ఇస్తున్నారు, అనే వివరాలను ఇవ్వాలని కలెక్టర్ డి ఆర్ డి ఎ పిడి ని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ(బీజేఎం)కర్నూలు జిల్లా ఆర్టీఐ సెల్ కన్వినర్ గా వంగూరు రాజుయాదవ్

కర్నూలు, మే 29 (శ్రీచక్ర); బీజేపీ(బీజేఎం) నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు కేశవ్ రామ్ చౌదరిలు శుక్రవారం ప్రకటించారు, అందులో భాగంగా వంగూరు రాజు యాదవ్ ని బీజేపీ(బీజేఎం) బీజేపీ(బీజేఎం) కర్నూలు జిల్లా ఆర్టీఐ సెల్ కన్వినర్ గా నియమించారు,వంగూరు రాజు యాదవ్ నేపథ్యం కర్నూలు జిల్లా గూడూరు మండలం బూడిదపాడు సొంత గ్రామం,రాజు యాదవ్ సాధారణ రైతు కుటుంబం నుండి అంచెలు అంచెలుగా ఎదుగుతున్నారు. వంగూరు రాజు యాదవ్ గతంలో ఏబీవీపీ కర్నూలు నగర ఉపాధ్యక్షులుగా,ఏబీవీపీ కర్నూలు రూరల్ బాగ్ కన్వినర్ గా, ఏబీవీపీ కర్నూలు జిల్లా సోషల్ మీడియా కన్వినర్ గా, ఏబీవీపీ కర్నూలు విభాగ్(కర్నూలు పార్లమెంట్, నంద్యాల పార్లమెంట్)సోషల్ మీడియా కన్వినర్ గా, ఏబీవీపీ కర్నూలు విభాగ్ హాస్టల్స్ కన్వినర్ గా, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా విద్యారంగా సమస్యల మీద అనేక పోరాటాలు చేసి 2022 లో బీజేపీ జాతీయ కార్యదర్శి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బీజేపీ పార్టీ కండువా వేసి పార్టీలో జాయిన్ చేసుకోవడం జరిగింది, పార్టీలోకి వచ్చిన వెంటనే బీజేఎం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులుగా పార్టీ అధిష్టానం రాజు యాదవ్ ని నియమించటం జరిగింది. ప్రస్తుతం బీజేఎం కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ గా, కేంద్ర యువజన క్రీడా మంత్రి త్వశాఖ (నైక్)కర్నూలు జిల్లా సలహాదారులుగా నామినీటెడ్ పోస్టులో ఉన్నారు. వంగూరు రాజు యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాన్ను ఆర్టీఐ విభాగం కర్నూలు జిల్లా కన్వినర్ గా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, బీజేఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ కి బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణకి, బీజేఎం జిల్లా అధ్యక్షులు కేశవ్ రామ్ చౌదరికిధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీని స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సమస్యల మీద పోరాటం చేసి జిల్లాలో పార్టీని భాలోపేతం చేస్తాను అని వంగూరు రాజు యాదవ్ తెలిపారు.

పూడికతీత పనులు నాణ్యంగా పూర్తి చేయాలి

కిందిభాగం వరకు చేపట్టకపోతే బిల్లులు నమోదు చేయొద్దు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, మే 29 (శ్రీచక్ర): నగరంలో చేపడుతున్న పూడికతీత పనులు నాణ్యంగా చేపట్టాలని, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఏ.క్యాంపు, బి.క్యాంపు, గణేష్ నగర్ వద్ద సుద్దవాగు, సంకల్ బాగ్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 9వ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎన్ఆర్ పేటలో కొనసాగుతున్న పూడికతీత పనులను తనిఖీ చేశారు. డ్రైన్ల కింది భాగం వరకు పూడికతీత పనులు చేపట్టకపోవడంపై అమినిటీస్ కార్యదర్శులపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూడికతీత పనులు పూర్తిచేయాలని, కింది భాగం వరకు పూడికలు తీయని పక్షంలో బిల్లులు నమోదు చేయవద్దని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు తదితరులు పాల్గొన్నారు.

జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన కర్లపూడి రాంబాబు

కోట : మే 29 (శ్రీ చక్ర): కోట మండలం కోటలో వెలసి ఉన్న కోట గ్రామ దేవత శ్రీ కోటమ్మ తల్లిని దర్శించుకునేందుకు విచ్చేసిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని శుక్రవారం కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కర్లపూడి. రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కర్లపూడి. రాంబాబు మాట్లాడుతూ తాడిపర్తి మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్ రెడ్డిని కలవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు.

భూ సమస్యలకు పరిష్కారం

ఇనాం, ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మారుస్తూ ఉత్తర్వులు జారీ:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

ఓర్వకల్, మే 29 (శ్రీచక్ర): ఒక్క నెల-ఒక నియోజకవర్గం-4 పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా రైతుల భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. ఇనాం భూమి నుంచి పట్టా భూమిగా మార్చాలని వచ్చిన దరఖాస్తులను, పట్టా భూమి ప్రభుత్వ భూమిగా మార్చారని వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి, ఓర్వకల్లు మండలానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రాంమోహన్ రెడ్డి అనే రైతులకు ప్రొసీడింగ్స్ ను కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఒక్క నెల-ఒక నియోజకవర్గం-4 పర్యటనలు' కార్యక్రమం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలను ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 2 వ పర్యటన కు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఇనాం భూమి నుంచి పట్టా భూమిగా మార్చాలని వచ్చిన దరఖాస్తులను,పట్టా భూమి ప్రభుత్వ భూమిగా మార్చారని వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కరెక్షన్ చేసి ఇనాం, ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మారుస్తూ ఉత్తర్వులను ముగ్గురికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా వచ్చిన అర్జీలలో ఏవైతే వెంటనే చేయగలమో వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.×ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేసిన రైతులు×సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న కలెక్టర్ గారికి, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి అనే రైతు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే ప్రక్రియ చేపట్టిన తర్వాత తన యొక్క సర్వే నంబర్ 208 పొలం ఇనాం భూములుగా నమోదయిందన్నారు. ఆ సమయంలో ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చిన ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందని, చాలా కష్టాలు పడడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఒక్క నెల-ఒక నియోజకవర్గం-4 పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గంలో 2 వ పర్యటన జరిగిన సమయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అధికారులు వాటిని పరిశీలించి 4 రోజులలో తన యొక్క భూమిని పట్టా భూమిగా మారుస్తూ ఉత్తర్వులు అందచేయడం చాలా సంతోషంగా ఉందని రైతు నాగేశ్వర్ రెడ్డి తన యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సర్వే నంబర్‌ను ఇనాం భూమి నుంచి తొలగించి, పట్టా భూమిగా మార్చి ఇచ్చినందుకు కలెక్టర్ కి, ప్రభుత్వానికి రైతు ధన్యవాదములు తెలిపారు. సుబ్బారెడ్డి, రామ్మోహన్ రెడ్డి అనే రైతులు మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలో ఉన్నటువంటి తమ యొక్క భూములను ప్రభుత్వ భూముల కింద పెట్టారని, గత ఐదేళ్లుగా ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినప్పటికీ కూడా సంబంధిత సమస్యను పరిష్కరించలేదని రైతులు తెలిపారు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక్క నెల-ఒక నియోజకవర్గం-4 పర్యటనలు' కార్యక్రమంలో రెవెన్యూ భూ సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నారని తెలుసుకొని.. పాణ్యం నియోజకవర్గం రెండవ పర్యటనలో భాగంగా అర్జీ ఇవ్వడం జరిగిందని అర్జీ ఇచ్చిన వెంటనే కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అధికారులు తమ యొక్క సమస్యను వెంటనే పరిష్కరించి ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇటువంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ఎటువంటి భూ సమస్యలు లేకుండా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

కర్నూలు, మే 29 (శ్రీచక్ర): ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గం మూడవ పర్యటన కు సంబంధించి ఓర్వకల్లు మండల కేంద్రంలోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా 'ఒక నెల- ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు" నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 శాతం సమస్యలు రెవెన్యూ సమస్యలే ఉంటున్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అప్పటికప్పుడు పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఒకవేళ వీలు కాకపోతే, ఆ సమస్య ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టంగా తెలియజేస్తామన్నారు. పాణ్యం నియోజకవర్గంకు సంబంధించి గత రెండు వారాల్లో మొత్తం 485 అర్జీలు అందగా, వాటిలో 184 అర్జీలను ఇప్పటికే పరిష్కరించామని, మరో 301 అర్జీలు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఏ ఏ సమస్యలు పరిష్కరించబడ్డాయి, ఏవి పురోగతి లో ఉన్నాయనే వివరాలను బయట ప్రదర్శించామన్నారు.. అర్జీదారులు తమ దరఖాస్తు స్థితి, తీసుకున్న చర్యలను సులభంగా తెలుసుకునే విధంగా వివరాలు ఏర్పాటు చేశామన్నారు.. రీ-సర్వేకు సంబంధించిన సమస్యలపై అధిక సంఖ్యలో అర్జీలు ఇస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజలకు పూర్తి సంతృప్తి కలిగించే విధంగా పొరుగు భూముల యజమానులు మరియు అర్జీదారులకు నోటీసులు ఇచ్చి విచారణ చేపడుతున్నామన్నారు. అవసరమైతే మరోసారి సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. అలాగే రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతుల కోసం కూడా ప్రజలు అర్జీలు ఇస్తున్నారని, వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించి, ఆయా శాఖల అధికారులకు అందచేస్తూ, అర్జీలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే ఒక నెల ఒక నియోజకవర్గము నాలుగు పర్యటనలు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికే పాణ్యం నియోజకవర్గంలో రెండు పర్యటనలు పూర్తయ్యాయని, మూడవ పర్యటనను ఓర్వకల్లులో నిర్వహించుకుని ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతోందన్నారు. అర్జీలను ప్రజలు సంతృప్తి చెందే విధంగా, వేగంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ అమలులో నంద్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలి

ప్రతి ఇంటికి సౌర విద్యుత్ లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ

గ్రామీణ ప్రాంతాల్లో అవగాహనతో పాటు వేగవంతమైన అమలు అవసరం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆళ్లగడ్డ, మే 29 (శ్రీచక్ర): జిల్లాలో సౌరశక్తి వినియోగాన్ని గ్రామస్థాయికి విస్తరించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ మరియు పీఎం కుసుం పథకాల అమలులో నంద్యాల జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ఇందుకోసం అధికారులు సమన్వయంతో వేగంగా పనిచేయాలని ఆమె సూచించారు. శుక్రవారం ఆళ్లగడ్డ ఎంపీడీఓ కార్యాలయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అమలవుతున్న పీఎం సూర్యఘర్ పథకం పనుల పురోగతిపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సౌరశక్తి వినియోగాన్ని గ్రామస్థాయిలో విస్తరించి ప్రజలకు దీర్ఘకాలిక విద్యుత్ భద్రత కల్పించడమే ప్రభుత్వ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ వర్గాల వారికి కూడా కిలోవాట్ ప్రాతిపదికన భారీ సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఒక కిలోవాట్ యూనిట్‌కు సుమారు 30 శాతం, రెండు కిలోవాట్లకు 60 శాతం, మూడు కిలోవాట్లకు 78 శాతం వరకు సబ్సిడీ లభిస్తోందని వివరించారు. మూడు కిలోవాట్ల సామర్థ్యం గల వ్యవస్థ సాధారణ గృహ అవసరాలకు సరిపోతుందని, దీని ద్వారా నెలకు 300 నుంచి 360 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. వినియోగదారులు ఉపయోగించిన తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించవచ్చని, నెట్ మీటరింగ్ విధానం ద్వారా ప్రభుత్వం యూనిట్‌కు చెల్లింపులు చేస్తోందని వెల్లడించారు. ప్రారంభ దశలో ప్యానెల్స్, పైపులు, లైట్నింగ్ అరెస్టర్లు, స్ట్రక్చర్లు తదితర సామగ్రి సమయానికి అందుబాటులో లేకపోవడం వల్ల పనుల్లో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ప్రస్తుతం సరఫరా మెరుగుపడుతోందని కలెక్టర్ తెలిపారు. సోలార్ వ్యవస్థల ఏర్పాటులో వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కరెంట్ బిల్లుల ద్వారా ఆదా అయ్యే మొత్తాన్ని ఈఎంఐల రూపంలో చెల్లించే విధానం వల్ల వినియోగదారులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని చెప్పారు. రుణ చెల్లింపులు పూర్తయిన అనంతరం 20 నుంచి 25 సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ వ్యవస్థలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్పీడీసీఎల్ ర్యాంకింగ్స్‌లో జిల్లా 7వ స్థానం నుంచి 3వ స్థానానికి చేరుకుందని, ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచే అవకాశముందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎంపిక చేసిన 12 గ్రామాల్లో ప్రతి ఇంటికి సౌరశక్తి అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని ఎస్పిడిసిఎల్ అధికారులను సూచించారు. మొదటి దశలో 100 మంది లబ్ధిదారులతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఒక సంవత్సరంలో ఈ గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. విద్యుత్ లోడ్ పెంపు అవసరమైన ప్రాంతాల్లో డిస్కమ్స్‌తో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆళ్లగడ్డ పరిధిలో ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈ స్థాయి అధికారులతో ప్రత్యేక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పీఎం కుసుం పథకం కింద జిల్లాలో దాదాపు 39 మెగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం రూ.180 కోట్ల మేర వ్యయ ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ.21 కోట్ల పనులు చేపట్టగా, మిగిలిన నిధులను తదుపరి దశల్లో వినియోగించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యానగర్ లో కామ్రేడ్ జక్కా వెంకయ్య కు నివాళి.. సిపిఎం సీనియర్ నాయకులు మదిరి.ప్రసాద్ ఆధ్వర్యంలో...

కోట : మే 29 (శ్రీ చక్ర):మాజీ ఎమ్మెల్యే,కమ్యూనిస్టు నాయకుడు జక్కా వెంకయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం కోట మండలం విద్యానగర్ గాంధీ బొమ్మ సమీపంలో సిపిఎం,సీఐటీయూ ఆధ్వర్యంలో కామ్రేడ్ జక్కా వెంకయ్య 8 వర్ధంతి ను సిపిఎం సీనియర్ నాయకులు మదిరి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఉచితంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు మజ్జిగ ను అందజేశారు.సిపిఎం నాయకులు మదిరి ప్రసాద్,ఎమ్.హరినాథ్,కే. రమణయ్య లు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య,డాక్టర్ రామచంద్రారెడ్డితో కలిసి అనేక ఉద్యమాల్లో ఆయన పాలుపంచుకున్నారని గుర్తు చేశారు.పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జక్కా వెంకయ్య ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు.అదేవిధంగా అల్లూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు.ఎమ్మెల్యేగా పనిచేసిన జక్కా వెంకయ్య వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారన్నారు.పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సిపిఎం కేంద్ర కమిటీలో పనిచేశారు జిల్లాలో భూ పోరాటాలకు కేంద్ర బిందువుగా నిలిచారు పేదలకు వేలాది ఎకరాలు భూములు దక్కేందుకు కారణమయ్యారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన సారా వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు జక్కా వెంకయ్య రాసిన రాజకీయ అర్థశాస్త్రం అదనపు విలువ – శ్రమ దోపిడీ అనే పుస్తకాలు విస్తృత పాఠకాధరణ పొందాయని, ఉద్యమకారులకు కరదీపికలుగా ఉపయోగపడ్డాయని తెలియజేశారు.అదేవిధంగా దామరమడుగు గ్రామంలో పార్టీ నేతలకు రక్షణ కల్పించారన్నారు. అప్పటి ప్రభుత్వం ఆయనను 15 రోజులు జైలుకు పంపించిందని, 1956లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలికతో సిపిఎం లో చేరారని తెలిపారు.1965లో డిటెన్యూగా రాజమండ్రి జైలలో సంవత్సరం ఐదు నెలల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు.1975 ఎమర్జెన్సీలో డిటెన్యూయుగా 17 నెలలు నెల్లూరు జైలులో ఉన్నారు. అక్కడ గౌతు లచ్చన్న, సత్యనారాయణ రెడ్డి, తదితరులకు రాజకీయ తరగతులు బోధించారన్నారు. 1985,19 94 సంవత్సరంలో అల్లూరు నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు.1995 నుంచి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడిగా దీర్ఘకాలం పని చేశారని,2002లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మదిరి.ప్రసాద్ ఎమ్. హరినాథ్,సిఐటియు మండల కార్యదర్శి కర్లపూడి.రమణయ్య, మాజీ కాంట్రాక్టర్ల ఉద్యోగస్తుల సంఘం నాయకులు మన్నెం.శ్రీధర్, సిహెచ్.చంద్రయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వి. నాగరాజు ఆటో యూనియన్ నాయకులు చల్లా.భాస్కర్, శేషయ్య,శ్రీనాథ్,కృష్ణ,అంకయ్య, శివ,తదితర సిపిఎం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

చెందోడులో కిశోరీ బాలికలకు అవగాహన

కోట : మే 29 (శ్రీ చక్ర): కోట మండలం చెందోడు పంచాయతీలో హరిజనవాడలోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరీ బాలికలకు,బాలురకు కిశోరీ వికాసం కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ మునికుమారి ఆధ్వర్యంలో కిశోరీ బాలికలకు బాల్య వివాహాలు,బాలిక విద్య, అక్రమ రవాణా,సెల్ఫోన్ వినియోగం వలన కలిగే అనర్థాలు మొదలగు వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత,అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి,బాల బాలికలు,అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశ్వంత్ రెడ్డిని కలిసిన కర్లపూడి.రాంబాబు

కోట : మే 29 (శ్రీ చక్ర): కోట మండలం కోటలో వెలసి ఉన్న కోట గ్రామ దేవత శ్రీ కోటమ్మ తల్లిని దర్శించుకునేందుకు విచ్చేసిన తాడిపత్రి ప్రస్తుత ఎమ్మెల్యే అశ్వంత్ రెడ్డిని శుక్రవారం కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కర్లపూడి.రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కర్లపూడి. రాంబాబు మాట్లాడుతూ తాడిపర్తి ప్రస్తుత ఎమ్మెల్యే అశ్వంత్ రెడ్డిని కలవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు.

పట్టణాల అభివృద్ధిలో కమిషనర్లే కీలకం

యంత్రాంగంతో సమర్థవంతంగా పనిచేయించాలి
మున్సిపల్ శాఖ సిడిఎంఏ పి.సంపత్ కుమార్, ఐఏయస్
జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం

కర్నూలు, మే 29(శ్రీచక్ర): నగర/పట్టణాల అభివృద్ధిలో కమిషనర్లే కీలకమని, వారు బాధ్యతగా, స్మార్ట్ వర్క్‌తో సమర్థవంతంగా పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని రాష్ట్ర పురపాలక శాఖ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) పి.సంపత్ కుమార్, ఐఏయస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో డోన్ కమిషనర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు గార్గేయపురం, జొహరాపురం డంప్ యార్డుల్లో బయో మైనింగ్, సి ఆ డి వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. గార్గేయపురం డంప్‌యార్డులో ఘన వ్యర్థాల బయో మైనింగ్ జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. 15 ఎకరాల్లో బయో మైనింగ్ పూర్తి అయిన వెంటనే చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి (వెస్ట్ టు ఎనర్జీ) ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రారంభించాలని, మరో 9.5 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. బయో మైనింగ్ పనులను రోజువారీ లక్ష్యాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. గార్గేయపురం డంప్‌యార్డులో రెండు నెలల్లో, జొహరాపురం డంప్‌యార్డులో ఒక నెలలో బయో మైనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించిన సిడిఎంఏ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ.. కమిషనర్లు ప్రతిరోజూ 2 నుంచి 3 గంటలు క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మార్పు కనిపించేలా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో సానుభూతి పొందేలా, తద్వారా స్వచ్ఛతక ప్రజల సహకారం అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి జరిమానాలు విధించాలని, అయినప్పటికీ మార్పు లేకపోతే వీడియో ఆధారాలతో కేసులు నమోదు చేయాలని సూచించారు. త్వరలో చెత్త వేస్తే జరిమానాలు విధించే విధానంపై పూర్తి విధివిధానాలతో ఉత్తర్వులు ఇస్తామన్నారు. డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్య సమస్యలు, ప్రజా ఫిర్యాదులపై పూర్తిస్థాయి అవగాహన కమిషనర్లకు ఉండాలని సూచించారు. ప్రజాప్రతినిధుల కంటే ముందే సమస్యలు కమిషనర్ల దృష్టిలో ఉండాలన్నారు. ప్రతిరోజూ సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి అవసరమైన దిశానిర్దేశం చేయాలన్నారు. అన్ని సక్రమంగా ఉన్న ప్రాంతాల కంటే సమస్యలు ఉన్న ప్రాంతాలపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. సాధారణ నిధుల ఖర్చులో నిర్వహణ పనులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాతే అత్యవసర పనులు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. జీవో 75ను పక్కాగా అమలు చేయాలని, ప్రజాప్రతినిధులకు సైతం దీని గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఇంటింటికీ డిజిటల్ క్యూ ఆర్ కోడ్ వ్యవస్థ అమలు చేసి, శాటిలైట్ ఆధారంగా ఆస్తుల విస్తీర్ణం, ప్రభుత్వ–ప్రైవేటు సేవలకు సమాచారాన్ని అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఆస్తి పన్ను వసూళ్లు మెరుగుపరచాలని సూచించారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యాలని తెలిపారు. డ్రైనేజీ లేకపోతే కనీసం కచ్చా కాలువ అయినా నిర్మించాలని, ప్రతిదానిని నిధులతో ముడిపెట్టడం సరికాదన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో సాధ్యమైనంత సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎక్కువ జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో సమస్యలను ముందుగా పరిష్కరించాలని, రహదారులపై గుంతలు పూడ్చాలని ఆదేశించారు. పూడికతీత పనులు జాప్యం చేయకుండా పూర్తి చేయాలని, ఖాళీ స్థలాలపై వీఎల్‌టి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఆయా స్థలాల యజమానుల వివరాలు సేకరించాలని సూచించారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉంటే నిధుల లభ్యతను బట్టి టౌన్ లెవల్ ఫెడరేషన్ ద్వారా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, అధికారులు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. రాయలసీమ ప్రాంత పట్టణాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు మొక్కుబడిగా కాకుండా కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. పైపై విధులు సరికాదని, సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. పట్టణాల వారీగా సమీక్ష నిర్వహించిన సిడిఎంఏ, కర్నూలు కార్పొరేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖచిత్ర సమాచారం, నివేదికలు, ముందస్తు చర్యలు వంటి అంశాలపై కమిషనర్ చల్లా ఓబులేసును అభినందించారు. కర్నూలులో పిన్ పాయింట్ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నామని కమిషనర్ వివరించారు. చెత్త వాహనాలకు జీపీఎస్ అమర్చడం, ప్రాసెసింగ్ పాయింట్ల పర్యవేక్షణ వంటి అంశాలను వివరించారు. కర్నూలు కార్పొరేషన్‌ను జిల్లా మున్సిపాలిటీలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆదోనిలో ఇంటింటి చెత్త సేకరణ 27 సచివాలయాల పరిధిలో సక్రమంగా జరగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్‌కు మెమో ఇస్తామని హెచ్చరించారు. గార్బేజ్ ఫ్రీ, పూడికతీత పనులు సమర్థవంతంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదోని పట్టణ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, కమిషనర్ నయీం, ఎంహెచ్ఓ సందీప్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో అవసరమైన చోట్ల డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. గూడూరులో పారిశుద్ధ్యం వెనుకబడిందని, మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. డోర్ టూ డోర్ కలెక్షన్ సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. దీనిపై అధికారుల నుంచి పొంతనలేని సమాధానాలు రావడంతో సిడిఏంఏ అసహనం వ్యక్తం చేశారు. డోన్‌లో పారిశుద్ధ్యం పూర్తిగా అధ్వానంగా ఉందని కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కమిషనర్‌పై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఫిర్యాదులు వస్తున్న ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అనంతపురం ఆర్డిఎంఏ నాగరాజు, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎమ్మిగనూరు కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని కమిషనర్ నయీం, గూడూరు కమిషనర్ ఏ.వి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది కార్యక్రమం లో ఎమ్మెల్యే ఆదిమూలం మాట విద్యార్థులకు క్రీడాకారులకు టీచర్లకు ఎప్పుడూ అన్నివేళలా నా వంతు సహకారాలు అందిస్తా

వరదయ్యపాలెం మే 29(శ్రీ చక్ర) వరదయ్యపాళ్ళెం మండలంలో సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం పర్యటించారు వరదయ్యపాళ్ళెం మండలంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమం జరిగింది బడి పిలుస్తోంది కార్యక్రమంలో హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం అందరికీ నమస్కారం! ×శుక్రవారం అనగా 29-05-2026 న ఉదయం 8:30 గంటలకు వరదయ్యపాళ్ళెం మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే వీ ఎన్ కుమార్ వారి బృందం మరియు స్థానిక శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం వారి ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలని కోరారు.దేశభక్తి గీతాలు పాడుతూ విద్యార్థులకు దేశభక్తి ని చాటారు.తదనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం కలిసి బడి పిలుస్తోందికార్యక్రమం ను జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు.మరియు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ,డి ఇ ఒ గ,ఎం ఇ ఒ,విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవహారం చేపట్టారు,బడి పిలుస్తోంది స్లోగన్ తో కలిసి పాల్గొన్నారు పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థుల వారికి ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరిస్తారు. ఈ కార్యక్రమమునకు మండలం లోని విద్యా శాఖ అధికారులు,ఎన్డీయే కూటమి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అన్నిశాఖల మండల మరియు గ్రామ స్థాయి అధికారులు, వివిధ స్థాయి సంఘాల ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేసారు..

వరదయ్యపాలెం మండలం లో బత్తలవల్లం స్కూల్ విద్యార్థిని అలేఖ్య ప్రతిభను అభినందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాలెం మే 29(శ్రీ చక్ర) సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఈ రోజు వరదయ్యపాలెం మండలంలోని జడ్పీ హైస్కూల్ నందు మన బడి పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిమూలం హాజరయ్యారు విద్యార్థులు వారి ప్రతిభ చూసి విద్యార్థులు పాటు టీచర్స్ ను అభిమానించారు బత్తలవల్లం పంచాయతీలో జడ్పి హై స్కూల్ సంబంధించిన ఒక విద్యార్థి అలేఖ్య తన ప్రతిభను కనపరిచింది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. మరి ఎమ్మెల్యే డీ ఈ ఓ, ఎం ఈఓ ని అధ్యాపక బృందాన్ని అభినందించారు..

ద్రాక్షారామంలో మన్ బాత్ పోస్టర్ విడుదల చేసిన బిజెపి శ్రేణులు

రామచంద్రపురం, మే 29(శ్రీచక్ర రామచంద్రపురం మండలం ద్రాక్షారామ పంచాయితీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి కృష్ణ ఆద్వర్యంలో మన్ కీ బాత్ పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, మండల ఓ బి సి అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ ప్రతి నెల ఆఖరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న "మన్ కీ బాత్" కార్యక్రమం ప్రతీ ఒక్కరూ వీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం దేశ ప్రజలతో నేరుగా సంభాషించడం,ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక సాన్నిహిత్యాన్ని ఏర్పరచడం లక్ష్యంగా ప్రధాని పెట్టుకున్నారని తెలియజేశారు."మన్ కీ బాత్" కార్యక్రమం 2014 అక్టోబర్ 3న ప్రారంభమైందని,ఇది ప్రతి నెల చివరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రసారం అవుతుందని,ఇందులో రాజకీయాల కంటే ఎక్కువగా సామాజిక సేవ, యువత ప్రేరణ, పర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛ భారత్, మహిళా సాధికారత, రైతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి అంశాలపై చర్చ జరుగుతుందని స్థానికులకు బిజెపి శ్రేణులు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో మన్ బాత్ పోస్టర్ విడుదల చేసిన బిజెపి శ్రేణులు.

రామచంద్రపురం, మే 29(శ్రీచక్ర రామచంద్రపురం మండలం ద్రాక్షారామ పంచాయితీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి కృష్ణ ఆద్వర్యంలో మన్ కీ బాత్ పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, మండల ఓ బి సి అధ్యక్షుడు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ ప్రతి నెల ఆఖరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న "మన్ కీ బాత్" కార్యక్రమం ప్రతీ ఒక్కరూ వీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం దేశ ప్రజలతో నేరుగా సంభాషించడం,ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక సాన్నిహిత్యాన్ని ఏర్పరచడం లక్ష్యంగా ప్రధాని పెట్టుకున్నారని తెలియజేశారు."మన్ కీ బాత్" కార్యక్రమం 2014 అక్టోబర్ 3న ప్రారంభమైందని,ఇది ప్రతి నెల చివరి ఆదివారం ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రసారం అవుతుందని,ఇందులో రాజకీయాల కంటే ఎక్కువగా సామాజిక సేవ, యువత ప్రేరణ, పర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛ భారత్, మహిళా సాధికారత, రైతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి అంశాలపై చర్చ జరుగుతుందని స్థానికులకు బిజెపి శ్రేణులు వివరించారు.

మహానాడుకు ధీటుగా వైసీపీ కార్యక్రమం

గుంటూరు మే 29,తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కొనసాగుతోంది. అయితే టిడిపి మహానాడు ను దెబ్బతీయాలని చూసారు జగన్మోహన్ రెడ్డి. మీడియా వాచ్ మొత్తం మహానాడు పై ఉంటుందని గ్రహించి.. అదేరోజు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. తద్వారా మీడియా దృష్టి కొంతవరకు మరల్చవచ్చు అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. కానీ అది అంత సులువు కాదని తేలిపోయింది. ఎందుకంటే కేవలం అనుకూల మీడియా తప్ప.. మిగతా మీడియా దృష్టి అంతా మహానాడు పైనే ఉంచింది. గతానికి భిన్నంగా మహానాడు నిర్వహించడం? దానిని హైబ్రిడ్ అనే పేరు పెట్టడం ద్వారా.. అందరి దృష్టి అటువైపు వెళ్లేలా చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి పనిగట్టుకుని టిడిపి మహానాడు నిర్వహించిన రోజే పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం వెనుక పక్కా ప్లాన్ ఉందన్నది ఇట్టే తెలిసిపోతోంది. కానీ దానిని చిత్తు చేశారు చంద్రబాబు.సాధారణంగా మహానాడు అంటేనే మిగతా రాజకీయ పక్షాలకు ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నందమూరి తారక రామారావు ఈ క్షణం మహానాడు ప్రారంభించారో తెలియదు కానీ.. పార్టీ అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా అక్కడ చర్చలు జరగడం.. సామాన్య కార్యకర్త నుంచి అధినేత వరకు అక్కడ కలుసుకోవడం.. యువతతో పాటు మహిళలకు ప్రత్యేక స్థానం ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పైగా అక్కడ ఆతిథ్యం, భోజన ఏర్పాట్లు అన్ని ప్రత్యేకమే. కానీ వాటిని పక్కన పెట్టి నిన్న హైబ్రిడ్ విధానంలో మహానాడు ఏర్పాటు చేశారు. దీంతో అందరి అంచనాలు హైబ్రిడ్ మహానాడు పై ఉండేవి. జాతీయ మీడియా సైతం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి ప్లాన్ చేసినట్లు తెలుస్తోందిఏదైనా ఒక పార్టీ భారీ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రత్యర్థి పార్టీ వాటి జోలికి పోదు. చాలా సైలెంట్ గా ఉండి గమనిస్తుంది. అయితే హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు పై భారీ హైప్ ఏర్పడింది. ఎలా నిర్వహిస్తారు అనే సందిగ్ధం అన్ని పార్టీల్లో ఉండేది. జాతీయ స్థాయిలో సైతం ఇది చర్చకు దారి తీసింది. కచ్చితంగా ఇది తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో సైతం మంచి పేరు తీసుకొస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షిస్తుందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి వైసీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకటి మీడియా ఒకే స్టాండ్ లో ఉండకుండా చూసుకోవడం.. ఇంకొకటి సొంత పార్టీ నేతల్లో అభద్రతాభావం రాకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతోనే..

హైబ్రిడ్ మహానాడుకు ధీటుగా వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు అనేది పొలిటికల్ వర్గాల్లో వస్తున్న ఒక మాట. అందులో ఎంత నిజం ఉందో చూడాలి.. మిగతా ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు అవుతుంటాయి. అందులో కొన్ని మాత్రమే సక్సెస్ అవుతాయి. ఇటువంటి సక్సెస్ పార్టీల్లో తెలుగుదేశం ఒకటి. ఆ పార్టీకి విజయాలు కొత్త కావు. అపజయాలు కొత్త కావు. సంక్షోభాలు కొత్త కావు. ఎలాంటి పరిస్థితినైనా తట్టుకొని నిలబడగలిగిన పార్టీ తెలుగుదేశం. అయితే నిన్ననే ఒక సక్సెస్ సాధించింది. పశ్చిమ ఆసియా ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ పై పడుతున్న తరుణంలో.. పొదుపు పాటించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో.. భౌతిక మహానాడు ను రద్దు చేశారు చంద్రబాబు. హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేశారు. అయితే చెప్పేందుకు కాస్త వెరైటీగా ఉన్నా.. అది సాధ్యమేనా? అనే ప్రశ్న ఉత్పన్నం అయ్యింది. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. క్రమశిక్షణతో హైబ్రిడ్ మహానాడు ను విజయవంతంగా పూర్తి చేశారు తొలిరోజు. రెండో రోజు కూడా ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగుతోంది మహానాడు. దేశంలో మిగతా ప్రాంతీయ పార్టీలు సైతం తెలుగుదేశం పార్టీని అభినందించక తప్పదుపార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. అది కూడా గతానికంటే భిన్నం. యువతతో పాటు మహిళలకు ప్రాధాన్యమిచ్చి.. వారిని వక్తల జాబితాలో చేర్పించి మాట్లాడించిన తీరు మాత్రం అభినందనీయం. మహానాడు ను చూస్తుంటే.. అక్కడి నాయకుల ప్రోత్సాహాన్ని చూస్తుంటే.. మరో నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీకి నాయకత్వం లోటు లేనట్టే. అంతలా ప్రభావం చూపింది మహానాడు. ఎన్నో అనుమానాలను వటావంచలు చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 1800 క్లస్టర్లకు పైగా ఏర్పాటు చేసి.. లక్షలాదిమంది కార్యకర్తలతో మమేకమై మహానాడు నడిపించిన తీరు మాత్రం అద్భుతమే.ఈ హైబ్రిడ్ మహానాడులో మరో ప్రత్యేకత ఉంది. అదే మహిళలకు 33% రిజర్వేషన్ల ప్రకటన. మహానాడు అంతా ఒక ఎత్తు.. ఆ ప్రకటన మరో ఎత్తు అన్నట్టు ఉంది. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మంది మహిళలకు టికెట్లు ఇస్తామని లోకేష్ చేసిన ప్రకటన మహిళా లోకాన్ని ఆకట్టుకుంది. మహిళా థీమ్ తో సాగిన ఈ మహానాడు.. అదే తీరుతో కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఇక మహిళలదే అన్నట్టు పరిస్థితి ఉంది. యువతకు సైతం ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడులో హాజరైన ప్రతి ఒక్కరు నాలుగు పదుల వయసులోని వారు కావడం గుర్తించాల్సిన అంశం. టిడిపి నాయకత్వం ఏ ఆలోచనతో ఈ హైబ్రిడ్ మహానాడు ను ఏర్పాటు చేసిందో.. ఆ టార్గెట్ ను చాలా సులువుగా అందుకుంది.

కిల్కారి సేవలు - మాత శిశు మరణాలు తగిచటానికే అవగాహన కార్యక్రమం

మార్కాపురం మే 29 (శ్రీ చక్ర)మార్కాపురం అరవిందఘోష్ స్ట్రీట్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు కిల్కారి సేవలు పైన ఆశలు మరియు ఏన్ఎం ల కు ట్రైనింగ్ ఇచ్చారు. కిల్కారి సేవలు గురించి అవగాహన కలిపించారు . కిల్కారి కాల్ ని కేంద్ర ప్రభుత్వం మాత శిశు మరణాలు తగిచటానికి ప్రవేశ పెట్టటం జరిగింది.కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెపుతారు. కిల్కారి కాల్ గర్భిణీ అయినా 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. నెలకు ఒకసారి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ని గర్భిణీలు మరియు బాలింతలు మొబైల్ ఫోన్ లో సేవ్ చేసుకోవాలి అన్ని సూచించారు. మరల వినాలి అనుకుంటే 14423 లేక టోల్ ఫ్రీ నంబర్ కీ చేసి వినవచ్చు. ఈ కిల్కారి కాల్ లో గర్భిణీ, బాలింత లు తీసుకోవలిసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి, హై రిస్క్ గురించి, బర్త్ ప్లాన్, టీకాలు గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, రక్తహీనత గురించి ఇలా ప్రతి గర్భిణీ మరియు బాలింత అవసరమైన అతి ప్రాముఖ్యమైన సలహాలు సూచనలు చెపుతారు. ఈ కిల్కారి కాల్ సేవలను ప్రతి గర్భిణీ మరియు బాలింతలు ఉపయోగించుకొనేటట్లు ఆశలు మరియు ఏన్ఎం లు తెలియచేయాలి..ఈ కార్యక్రమం లో డాక్టర్ చేతన్ .హెచ్ వి సాయి గీత , ఏన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు.

క్లీన్ గోదావరి అడుగులు

రాజమండ్రి, మే 29, వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పవిత్ర గోదావరి నదితోపాటు రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు అత్యున్నత స్థాయి 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మంగళవారం రాత్రి ఈ ఆదేశాలు వెలువడ్డాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం పర్యటనలో గోదావరి కాలుష్యాన్ని ప్రత్యక్షంగా చూసిన ఉప ముఖ్యమంత్రి పవన్ చలించిపోయారు. ఏడాదిలో పుష్కరాలు జరుగుతుండగా, నదిలో కలుషిత జలాలు కలపకుండా ఆపలేకపోతున్నారని అధికారులపై డిప్యూటీ సీఎం సీరియస్ అయ్యారు. దీంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని చెబుతున్నారు. . రెండు రోజుల పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి మధ్యలో ఉన్న నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పరిశ్రమల నుంచి వస్తున్న ప్రమాదకర రసాయన వ్యర్థాలు, నగరంలోని మురుగునీటిని శుద్ధి చేయకుండా నేరుగా పవిత్ర గోదావరిలో కలపడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులు తాము మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావనతో వెళ్లకూడదు. ప్రతి ఒక్కరికీ పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలగాలి' అనే అభిప్రాయంతో నదీ కాలుష్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గోదావరి నది దుస్థితిపై తీవ్రంగా చలించిపోయిన పవన్ కళ్యాణ్, రాజమండ్రిలోనే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, తక్షణమే అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ అత్యున్నత స్థాయి కమిటీకి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కమిటీలో ఇతర కీలక సభ్యులుగా పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్య శాఖల కమిషనర్లు ఉంటారు. అదేవిధంగా రాష్ట్ర టూరిజం అథారిటీ సీఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్, జలవనరుల శాఖ ఈఎన్‌సీ, గ్రామీణ నీటి సరఫరా ఈఎన్‌సీ, క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ మిషన్ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారు. గోదావరి పరివాహక జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు కూడా ఇందులో సభ్యులుగా వ్యవహరిస్తారు. సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ తో గోదావరికి కొత్త కళ తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కృతనిశ్చయంతో ఉన్నారని అంటున్నారు. . ప్రతి 15 రోజులకు సమీక్ష ఇక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించేలా విధులను ఖరారు చేశారు. 15 రోజులకు ఒకసారి కమిటీ తప్పనిసరిగా సమావేశమై పనుల ప్రగతిని సమీక్షించాలని సూచించారు. గోదావరితో పాటు ఇతర నదుల్లోకి కాలుష్యం ఎక్కడెక్కడ నుంచి చేరుతుందో క్షేత్రస్థాయిలో గుర్తించాలని దిశానిర్దేశం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సూచనల ప్రకారం మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా శాశ్వత పర్యావరణ రక్షణ చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన నదీ జలాలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అడుగులు వేస్తోందని తాజా నిర్ణయాల ఆధారంగా విశ్లేషిస్తున్నారు.

ఏపీకి రాహుల్

విజయవాడ, మే 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా పునర్వైభవం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నాల్లో భాగంగా.. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ(త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్స్‌లో కాక రేపుతోంది. రాహుల్ గాంధీ పర్యటనను పురస్కరించుకుని రాష్ట్రంలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించడానికి కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహాలు షురూ చేశాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ, రాబోయే స్థానిక సంస్థల.. పంచాయతీ, మున్సిపల్, జెడ్పీటీసీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడమే ఏకైక మార్గమని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. రాహుల్ గాంధీ స్వయంగా రంగంలోకి దిగడం ద్వారా క్షేత్రస్థాయి నాయకులలో, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, తద్వారా స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వొచ్చని కాంగ్రెస్ గట్టి ప్లాన్ వేసింది.రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న ప్రస్తుత తరుణాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మరియు వైఎస్సార్ అభిమానులను తిరిగి హస్తం గూటికి చేర్చడమే రాహుల్ గాంధీ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. జగన్ కంటే వైఎస్ షర్మిలకే వైఎస్సార్ అసలైన రాజకీయ వారసత్వం ఉందనే మెసేజ్‌ను ఈ బహిరంగ సభ వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లనున్నారు.రాహుల్ గాంధీ ఏపీ పర్యటనలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని కాంగ్రెస్ ప్రధాన అస్త్రాలుగా ఎంచుకోనుంది. ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకత వంటి కీలక సెంటిమెంట్ అంశాలపై రాహుల్ గాంధీ ఈ వేదిక నుండి గళం విప్పనున్నారు.

ఏపీ పాలిటిక్స్ లో బిగ్ చేంజ్

విజయవాడ, మే 29, రాజకీయం అంటే టాప్ లెవెల్ లో సాగేది. అంతా అంతపురం రహస్యాల మాదిరిగా ఉండేది. కోటలూ కోటరీలు అగ్ర నాయకుల మంతనాలు అక్కడే నిర్ణయాలు వాటిని అమలు చేయమని పై నుంచి దిగువ దాకా ఆదేశాలు. దాంతో రాజకీయం రక్తి కట్టేది. అంతా బాగానే సాగిపోయేది. రాజకీయ అధినాయకత్వాలు సైతం తమ చుట్టూ నలుగురుని ఉంచుకుని వారితోనే పార్టీ అంతా అనుకుంటూ పోతే అది ఇంకా బాగుండేది. కానీ కాలం మారుతోంది. అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. రాజకీయం అంటే పైన కాదు కిందకు చూడు అంటోంది లేకపోతే పునాదులు సైతం కూలి మొత్తం రాజకీయమే కుప్ప కూలుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. అలాంటి ఉదంతాలు ఉదాహరణ ఏపీలోనూ దేశంలోనూ చాలా చోట్ల జరిగాయి. ఆ బాధిత రాజకీయాన్ని చూసి అంతా ఇపుడు సర్దుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అయినా కార్యకర్తలే ముఖ్యం. వారే జీవ గర్ర. ఒక విధంగా చెప్పాలీ అంటే రాజకీయ పార్టీ అనే భవనానికి పునాదులు పైన ఎక్కడో లేవు. అవి భూతలం మీదనే ఉన్నాయి. గ్రౌండ్ లెవెల్ లోనే ఉన్నాయి. అక్కడ కనుక పటిష్టంగా లేకపోతే ఎంతటి భవనం అయినా కుప్ప కూలుతుంది. ఇది అవగతం అయిన రాజకీయ పార్టీలు ఇపుడు అంతా కిందకే చూస్తున్నాయి. క్షేత్ర స్థాయికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. కార్యకర్తే మాకు కావాలి అని నినాదాలు ఇస్తున్నాయి. ఏపీలో తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలలో ఇపుడు కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత దక్కుతోంది. తెలుగుదేశం పార్టీలో సగటు కార్యకర్తలకు పొలిట్ బ్యూరో వంటి అత్యున్నత విధాయక మండలిలో చోటు కల్పించి తెలుగుదేశం తానేంటో నిరూపించుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే పెద్ద పీట అని మాటలకే చెప్పడం కాదు చేతలలోనూ నిరూపించుకుంది. పార్టీలో కీలక పదవులు వారికే దక్కుతున్నాయి. నామినేటెడ్ పదవులు వారికే ఇస్తున్నారు. అంతే కాదు మంత్రుల దాకా కొత్త వారికి చాన్స్ ఇస్తూ టీడీపీలో ఒక కొత్త విప్లవానికి నాంది పలికింది. రానున్న కాలంలో కొత్త నాయకత్వం రావాలన్న పార్టీకి విజయాలు దక్కాలన్నా కూడా క్యాడర్ నుంచే అన్నది టీడీపీ అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు అని చెప్పాల్సిందే. 2024 ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీని పట్టించుకోకోవడం వల్ల ఎంతటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందో వైసీపీ కంటే ఎవరికీ ఎక్కువగా తెలియదు అని చెప్పాలి. అందుకే వైసీపీ ఎన్నికల అనంతరం కార్యకర్తల జపం చేస్తోంది. వైసీపీ 2.0లో కార్యకర్తలకే పెద్ద పీట అని అధినాయకత్వం పదే పదే చెప్పడం వెనక కూడా ఈ మూల సూత్రమే దాగి ఉంది. అధినాయకుడికి ఎంతటి ఇమేజ్ ఉన్నా గ్రౌండ్ లో పనిచేసేది క్యాడర్ మాత్రమే అని వారికి అసంతృప్తి కలిగి అలిగి దూరం వెళ్తే పార్టీ పుట్టె మునుగుతుందని అనుభవం పూర్వకంగా తెలుసుకున్న వైసీపీ దిద్దుబాటు చర్యలకు దిగుతోంది. అందులో భాగమే బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయడంతో పాటు పనిమంతులకు పార్టీలో కీలక స్థానాలు కల్పిస్తమని చెబుతోంది. అలా వైసీపీ బూత్ లెవెల్ కార్యకర్తలే మార్గదర్శకులు అంటోంది. తరచుగా మీడియాలోనూఎక్కువగా వినిపించే పేరు. ఇక్కడున్న సంక్లిష్ట రాజకీయాలే దీనికి కారణం. సాధకులతో సేన : ఇక ఏపీలో మరో కీలక పార్టీ జనసేన సాధకులతో పార్టీని కొత్త పుంతలు తొక్కిస్తోంది. ఉద్యమి సాధక్ అంటూ జనసేన కొత్త అంగాలను నిర్మించింది. వీరంతా కూడా గ్రౌండ్ లెవెల్ నుంచి వచ్చిన వారే కారణం. అధినేత పవన్ సైతం సాధకులే పార్టీకి వెన్నెముక అని స్పష్టంగా చెప్పారు. వారి సేవలను పార్టీ వినియోగించుకుంటుంది అని కూడా భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే సాధకులకు గుర్తింపు కచ్చితంగా ఉండేలా జనసేనలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. మొత్తం మీద చూస్తే రాజకీయం మారుతోంది. పక్క ఉన్న అగ్ర నేతలను చూసి ధీమా పడే రోజులు పోయాయి. వారే పార్టీ అనుకుని నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుంటే బొక్క బోర్లా పడతామన్నది కూడా పార్టీలకు అర్థం అయింది. దాంతో కష్టించి పనిచేసే కార్యకర్తలకు ఇపుడు మంచి రోజులు వస్తున్నాయని అంటున్నారు. అంతే కాదు వీరి నుంచి రాబోయే కాలానికి కాబోయే నాయకులు పుట్టుకుని వస్తారని కూడా చెబుతున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్న పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేక ధ్యాన కార్యక్రమం... .

నంద్యాల ,జిల్లా పోలీసులు నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతతతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పిజి కాలేజ్ ఆడిటోరియంలో పోలీసు సిబ్బంది కోసం "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" (ధ్యాన) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తూ తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీసులకు ఇటువంటి ధ్యాన మరియు యోగా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధ్యానాన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల జీవితంలో ఖచ్చితంగా సానుకూలత (పాజిటివ్‌నెస్) పెరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవలి పరిశోధనల ప్రకారం, మెడిటేషన్ ద్వారా మన ఆలోచనా విధానాన్ని (ష్ట్రనీబీణష్ట్రబి ఖతీనీఱ వబబ)

జీవనశైలిలో మెడిటేషన్‌ను భాగం చేసుకోవాలని సూచన... .

ధ్యానం శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది....

మూడురోజుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి... .

జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

కూడా సానుకూలంగా మార్చుకోవచ్చని, దీనివల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని,అందరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని ఒక భాగం చేసుకోవాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

ఈ హోంమేడ్ ఫేస్ మాస్క్ తో స్కిన్ కొల్లాజెన్ లెవల్స్ ను పెంచుకోవచ్చు!

మచ్చలేని, నిష్కళంక చర్మాన్ని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అందరికీ అది సాధ్యపడదు. మరియు, ప్రతిరోజూ మనం ఎదుర్కొనే మురికి, ధూళి మరియు కాలుష్యం కారణంగా, చర్మ సంరక్షణ అనేది అత్యంత క్లిష్టతరంగా ఉంటుంది. మనం తరచుగా ప్రభావిత ప్రాంతాలను శుభ్రం చేయడం, బ్లీచ్ చేయడం, మరియు ఫేషియల్ చేయించుకోవటం వంటి సౌందర్య చికిత్సలను అనుసరించడం ద్వారా, కొన్ని చర్మ సమస్యలకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కానీ వీటి కోసం తరచుగా, వివిధరకాల స్పా మరియు సెలూన్లను సందర్శిస్తుంటాం. ఇవి ఖర్చుతో కూడిన వ్యవహారంగా ఉన్నా, నమ్మదగిన ఫలితాలను మాత్రం ఖచ్చితత్వంతో ఇవ్వలేవు. వాస్తవంగా ఈ సెలూన్ ఆధారిత చికిత్సలు, మీ చర్మానికి హానికలిగించే రసాయనాలతో కూడిన పదార్థాలను కలిగి ఉంటాయి. మరి అలాంటప్పుడు మనం సులభమైన మరియు సరళతరమైన హోంమేడ్ రెమిడీస్ అనుసరించడం ఉత్తమంగా సూచించబడుతుంది. అంతేకాకుండా, దుష్ప్రభావాలులేని చికిత్సను అందించగలిగి, ఆరోగ్యకర చర్మాన్ని నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది.సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి తయారుచేయగలిగిన, కొన్ని అద్భుతమైన నేచురల్ హోంమేడ్ ఫేస్ ప్యాక్స్ క్రింద పొందుపరచబడ్డాయి. మరిన్ని వివరాలకు వ్యాసంలో ముందుకు సాగండి.1. అవొకాడో, టమోటో, మరియు ఎగ్ వైట్ :అవకాడో నేచురల్ మాయిశ్చరైజర్ గా పనిచేస్తూ, హైడ్రేటెడ్ గుణాలను కలిగి ఉంటుంది. దీనిలో బీటాకెరోటిన్, లినోలెయిక్ ఆమ్లం, మరియు లెసిథిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న కారణంగా, చర్మాన్నినిర్జలీకరణం కాకుండా చూస్తూ, మంచి పోషణను అందివ్వగలుగుతుంది. మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి, తేమను నిర్వహించడంతోపాటుగా, మంచి పోషణను అందించడానికి టమోటో మరియు ఎగ్ వైట్లను అవకాడోతో కలిపి ఫేస్ మాస్క్ తయారుచేయవచ్చు.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు? 1 ఎగ్ వైట్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో అన్ని పదార్థాలను వేసి, వాటిని మిశ్రమంగా కలపండి.? చల్లటి నీటితో కడిగి, మీ ముఖాన్ని తువాలుతో పొడిగా చేసుకోండి.? ఆశించిన ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ పద్ధతిని పునరావృతం చేయండి.2. దాల్చిన చెక్క, తేనె, మరియు పసుపు :దాల్చిన చెక్కలోని యాంటీ మైక్రోబయల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు మరియు ఆక్నే సమస్యను తగ్గించడంలో సహాయపడుతాయి. మరోవైపు, తేనె మరియు పసుపు హానికరమైన ఫ్రీరాడికల్స్ నుండి మన చర్మాన్ని రక్షిస్తుంది. తద్వారా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడి? 1 టేబుల్ స్పూన్ తేనె? ఒక చిటికెడు పసుపుఅనుసరించు విధానం :? ఒక గిన్నెలో దాల్చిన చెక్కపొడి, తేనెను తీసుకుని మిశ్రమంగా కలపండి.? దీనికి కొంత పసుపు చేర్చి, అన్ని పదార్థాలను మరలా కలపండి.? దీన్ని మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేసి సుమారు 15 నుండి 20 నిముషాలపాటు అలానే వదిలేయండి.? ఆపై చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఇలా పునరావృతం చేయండి.3. పెరుగు మరియు అరటి :పెరుగు మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండే అనేక విటమిన్స్ మరియు పోషకాలను కలిగి ఉంటుంది. ఇది లాక్టిక్ ఆమ్లాన్ని ప్రధానంగా కలిగి ఉంటుంది. ఇది చర్మ సంరక్షణ ఉత్పత్తులలో వినియోగించే ప్రధాన పదార్థాల్లో ఒకటిగా ఉంటుంది. పెరుగు, ఫేస్ మాస్క్ రూపంలో అప్లై చేసినప్పుడు, మీ చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేసి, ప్రకాశవంతంగా మరియు కాంతివంతంగా మార్చగలుగుతుంది. అదేవిధంగా తరచుగా ఉపయోగించినప్పుడు మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో ఉత్తమంగా సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ యోగర్ట్ (లేదా పెరుగు)? 2 టేబుల్ స్పూన్ అరటి గుజ్జుఅనుసరించు విధానం :? రెండు పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని బాగా బ్లెండ్ చేయాలి.? ఈ పేస్ట్ ను మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే వదిలేసి, ఆ తర్వాత చల్లని నీటితో కడిగేయండి.? ఆశించిన ఫలితాల కోసం ఈ ఫేస్ మాస్క్ ను వారంలో రెండుసార్లు పునరావృతం చేయండి.4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఉ నిమ్మ రసం :4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఉ నిమ్మ రసం :ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, మరియు నిమ్మ, అద్భుతమైన స్కిన్ మాయిశ్చరైజింగ్ గుణాలను కలిగి ఉండడమే కాకుండా, మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపగలుగుతాయి.కావలసిన పదార్థాలు :? 1 టీస్పూన్ ఆముదం నూనె? 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్? 1 టేబుల్ స్పూన్ నిమ్మ రసంఅనుసరించు విధానం :? అన్ని పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని మిశ్రమంగా కలపండి.? బ్రష్ ఉపయోగించి మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే గాలికి విడిచిపెట్టండి.? ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.? ఆశించిన ఫలితాలకోసం వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయండి.:5. బొప్పాయి, క్యాబేజీ, మరియు రోజ్ వాటర్ :' ఏంజెల్ ఫ్రూట్ ' అని పిలిచే బొప్పాయిలో అనేకరకాల అద్భుతమైన గుణాలతోపాటు, విటమిన్లు మరియు పోషకాలతో లోడ్ చేయబడి ఉంటాయి. క్రమంగా ఫేస్ మాస్కు లేదా ఫేస్ స్క్రబ్స్ రూపంలో సమయోచితంగా ఉపయోగించినప్పుడు మీ చర్మానికి అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పబడుతుంది. డార్క్ స్పాట్స్ మరియు తెల్లమచ్చలను తగ్గించడంతో పాటు, ఇది మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా బూస్ట్ చేస్తుంది. తద్వారా మొటిమలు మరియు ఆక్నే సమస్యకు దూరంగా ఉంచుతుంది.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జు? 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్? 1 టేబుల్ స్పూన్ క్యాబేజీ జ్యూస్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో క్యాబేజీ రసం, రోజ్ వాటర్ తీసుకుని, ఆ రెండింటినీ మిశ్రమంగా కలపండి.? దీనికి కొన్ని బొప్పాయి గుజ్జును జోడించి, అన్ని పదార్థాలను కలిపి మిశ్రమంగా చేయాలి.? దీన్ని మీ ముఖం మీద అప్లై చేసి 20 నిముషాలపాటు అలానే వదిలేయాలి.? చల్లటి నీటితో కడిగి, తువాలుతో తడిని తొలగించండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి ఒకసారి ఇలా పునరావృతం చేయండి.6. కలబంద, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ :కలబంద, చర్మంమీది చారలను మరియు ముడుతలను తగ్గించడానికి సహాయపడగలిగే ఉత్తమ సహజసిద్ధమైన పదార్థాలలో ఒకటిగా ఉంటుంది. అందువలన వృద్ధాప్య సంకేతాలను నిరోధించడంలో ఉత్తమంగా సహాయపడుతుందని సూచించబడుతుంది. ఇది మీ చర్మానికి తేమను మరియు పోషణను అందివ్వడంతో పాటుగా, సన్ బర్న్, టాన్, మరియు స్ట్రెచ్ మార్క్స్ చికిత్సలో కూడా సహాయపడుతుంది. క్రమంగా అలోవేర, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ ను ఉపయోగించి ఫేస్ మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు – ఇవన్నీ మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండి, అనేక చర్మ సంబంధ పరిస్థితులకు చికిత్స చేయడంలో సహాయపడతాయి.

మేకప్ అవసరంలేకుండా రేడియంట్ స్కిన్ పొందే గ్రాండ్ మదర్ చిట్కాలు...



అందం విషయంలో ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆనాటి కాలం నుండి ఈ నాటి వరకూ ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆ విషయం అమ్మమ్మల ఫోటోలను చూసినప్పుడు తెలుస్తుంది. ఆ కాలంలోనే వారు చాలా బ్యూటిఫుల్ గా...గ్లామరస్ గా, సాఫ్ట్ అండ్ రేడియంట్ స్కిన్ కలిగి ఉంటారు. ఆ క్లియర్ నెస్ వారి ఫోటోలను చూసే చెప్పేయవచ్చు. ఎలాంటి బ్యూటీ క్రీములు మరియు మేకప్ ప్రొడక్ట్స్ ఉపయోగించకుండానే వారికి అంత అందం ఎలా సొంతమైంది.ఈ కాలంలో వారి చర్మ సంరక్షణకు లేదా చర్మ అందాన్ని మెరుగుపరచుకోవడానికి ఏవిధమైన కాస్మోటిక్స్, సర్జరీస్, మేకప్ సామాగ్రి, స్కిన్ ప్రొడక్ట్స్ వంటివి ఏవి లేవు. అయినా వారు అంత అందంగా కనబడుటకు కారణం ఏంటని ఆశ్చర్యం కలిగించవచ్చు. అందులో ఆశ్చర్య పడాల్సిన పనిలేదు ఆనాటి కాలంలోని వారు ఎక్కువగా నేచురల్ పదార్థాల మీద మరియు హెర్బల్ ప్రొడక్ట్స్ మీద ఆధారపడే వారు . నేచురల్ పదార్థాలతోనే చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకొనే వారు.అటువంటి నేచురల్ పదార్థాలు మన వంటగదిలోనో లేదా పెరట్లోనో ఉంటాయన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. మన వంటగదిలో ఉండే నేచురల్ పదార్థాలే స్కిన్ హెల్త్ కు గ్రేట్ బ్యూటీ ప్రొడక్ట్స్ . ఈ నేచురల్ రెమెడీస్ ను మనం ఇంట్లోనే చాలా ఎఫెక్టివ్ గా తయారుచేసుకోవచ్చు . వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. మార్కెట్లో ఉండే వివిధ రకాల కెమికల్ ప్రొడక్ట్స్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉన్నాయి.నీమ్ ఆయిల్ (వేపనూనె) మరియు నిమ్మరసం కాంబినేషన్ లో అనేక బ్యూటీ ప్రయోజనాలున్నాయన్న విషయం మీకు తెలుసా...? ఒక టీస్పూన్ వేపనూనె రెండు చెంచాల నిమ్మరసం మిక్స్ చేసి చర్మానికి లేపనంగా అప్లై చేయాలి. 15 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడిగేసుకోవాలి. ఈ నీమ్ ఫేషియల్ చిట్కాలను రెగ్యులర్ గా ఉపయోగిస్తుంటే..మీరు అతి కొద్ది రోజుల్లోనే మీ స్కిన్ లో పాజిటివ్ రిజల్ట్ ను గమనిస్తారు ..అవేంటో తెలుసుకోవాలంటే ఈ క్రింది స్లైడ్ క్లిక్ మనిపించాల్సిందే...1. మొటిమలను నివారిస్తుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం రెండు మిక్స్ చేయడం వల్ల వీటిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నివారిస్తుంది . దాంతో చర్మంలో మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.2. యాంటీ ఏజింగ్ ఎఫెక్ట్స్ కలిగి ఉంటాయి:వేపనూనె మరియు నిమ్మరసం రెండూ కాంబినేషన్ కు కొద్దిగా తేనె మిక్స్ చేయాలి. ఈ కాంబినేసన్ చర్మంలోని కొల్లాజెన్ ను నివారిస్తుంది . ఏజింగ్ లక్షణాలను తగ్గిస్తుంది. ముడుతలు, ఫైన్ లైన్స్ కనబడకుండా చేస్తుంది.3.స్కిన్ టోన్ మార్చుతుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం కాంబినేషన్ ఒక బ్లీచింగ్ ఏజెంట్ గా పనిచేస్తుంది. ఇది చర్మం మీద గ్రేట్ గా పనిచేస్తుంది . దాంతో స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . ఈ మిశ్రమం ఏజ్ స్పాట్ లక్షణాలను తగ్గిస్తుంది . స్కిన్ పిగ్మెంటేషన్ నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది.4. దురద తగ్గిస్తుంది:వేపనూనె మరియు నిమ్మరసం రెండింటి మిశ్రమం యాంటీసెప్టిక్ గా పనిచేస్తుంది. ఇది మైనర్ బర్న్స్, రాషెస్ మరియు దురద వంటి లక్షణాలను నివారిస్తుంది.5. నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది:నీమ్ అండ్ లెమన్ కాంబినేషన్ నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది. ఇది చర్మ రంధ్రాలను తగ్గించడానికి , స్కిన్ ఎలాసిటి పెంచడానికి సహాయపడుతుంది . దాంతో చర్మం చూడటానికి మరింత స్మూత్ గా బెటర్ గా కనబడుతుంది.6. స్కిన్ క్లెన్సర్:ఈ రెండింటి మిశ్రమంలోని నేచురల్ సామర్థ్యం వల్ల చర్మ రంధ్రాలను తెరచుకొనేలా చేసి మలినాలను తగ్గిస్తుంది. మరియు చర్మ రంధ్రాలను మూసుకొనేలా చేస్తుంది. ఇది డీప్ గా చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, స్కిన్ క్లియర్ గా , హెల్తీగా కనబడేలా చేస్తుంది.7.స్కిన్ కండీషన్:ఈ రెండింటి కాంబినేషన్ నూనెతో వివిధ రకాల స్కిన్ ఇన్ఫెక్షన్స్ నివారిస్తుంది, క్రిములు కుట్టడాన్ని నివారిస్తుంది, రింగ్ వార్మ్స్ , అలర్జీలను, పులిపుర్లను నివారిస్తుంది.

ఓట్స్ అధికంగా తింటే అనర్థాలు.. జాగ్రత్త!

ఓట్స్... చాలామంది ప్రతిరోజూ ఓట్స్ తింటూ ఉంటారు. ఓట్స్ తో మంచి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. ఓట్స్ లో విటమిన్ బి2, విటమిన్ సి, పీచు పదార్థం, పిండి పదార్థాలు, మాంసకృత్తులు ఎక్కువగా ఉంటాయి. ఓట్స్ చాలా మంచి పౌష్టికాహారంగా చెప్పవచ్చు. అతిగా ఓట్స్ తింటే అనర్థాలు ఇక ఓట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అన్నమాట ఎంత వాస్తవమో అతిగా తింటే అనారోగ్యం కూడా వస్తుంది అనే విషయం అంతే వాస్తవం. ఇక ఓట్స్ తినడం వల్ల కలిగే అనారోగ్యాలు, మన శరీరానికి కలిగే నష్టాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.ఓట్స్ అతిగా తినడం వల్ల అనేక అనారోగ్యాలు వస్తాయి. అధికంగా ఓట్స్ తిన్న వారిలో కొంతమందికి కడుపు ఉబ్బరం మరియు గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అధికంగా ఓట్స్ తింటే ఆరోగ్య సమస్యలు ఓట్స్ జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. అందుకే ఓట్స్ అధికంగా తినడం మంచిదికాదు. ఓట్స్ లోని ఫైటిక్ యాసిడ్ క్యాల్షియం ,ఇనుము మరియు జింక్ వంటి కొన్ని ఖనిజాల శోషణను నిరోధిస్తుంది. ఓట్స్ అధికంగా తిన్నవారు మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. కొంతమందికి ఓట్స్ లో ఉండే ప్రోటీన్ కారణంగా అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ఓట్స్ పదేపదే తింటే ఇన్ఫెక్షన్స్ ఓట్స్ ను సరిగ్గా శుభ్రం చేయకపోతే, అవి తిన్నవారికి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదు. పోషకాలు బాగా ఉంటాయని అతిగా ఓట్స్ తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఓట్స్ ప్రతిరోజు తీసుకోవడం వల్ల చాలామందిలో కడుపుకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఓట్స్ ఎక్కువగా తినడం వల్ల వాటిలో క్యాలరీలు తక్కువగా ఉండటం కారణంగా మన శరీరంలో కూడా క్యాలరీల లోపం ఏర్పడే అవకాశం ఉంది. 5 5 మితంగా తింటే ఆరోగ్యం కాబట్టి ఓట్స్ ను తినాలి అని అనుకుంటే ఒక నియమిత పద్ధతిలో తినడం మంచిది. ప్రతిరోజు బ్రేక్ ఫాస్ట్ గా ఓట్స్ మాత్రమే తినడం మంచిది కాదు. ఆరోగ్యానికి మేలు చేకూర్చే ఓట్స్ అధికంగా తింటే కొన్ని దుష్ప్రభావాలు వస్తాయనే విషయాన్ని గుర్తుంచుకొని తదనుగుణంగా మితంగా తింటే మంచిది.

ఈ లక్షణాలుంటే కిడ్నీలలో రాళ్ళు వెనకేసినట్టే... జాగ్రత్త!

మానవ శరీరంలో మూత్రపిండాలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి వ్యర్థాలను మన శరీరం నుండి బయటకు పంపిస్తాయి. శరీరంలో వ్యర్థాలను బయటకు పంపటంలో మూత్రపిండాల పాత్ర కీలకమైనది. అటువంటి మూత్రపిండాలను ఆరోగ్యంగా చూసుకోవలసిన అవసరం ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో చాలామంది మూత్రపిండాలలో రాళ్లు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీలలో రాళ్ళు ఉంటె కనిపించే లక్షణాలు మూత్రపిండాలలో రాళ్లు వస్తే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఎవరికైతే ఈ లక్షణాలు కనిపిస్తాయో వారు మూత్రపిండాల విషయంలో అస్సలు అశ్రద్ధ చేయకూడదు. మూత్రపిండాలలో రాళ్లు ఉంటే నడుము నొప్పి వస్తుంది. పక్కటెముకల కింద నొప్పి లేదా పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి తరచుగా ఒక వైపున మాత్రమే వస్తుంది. ఇలా ఉంటె డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సింది పొత్తికడుపు నొప్పి పొత్తికడుపు నుంచి మన తొడల్లోకి, కాళ్ళలోకి కూడా వస్తుంది. ఈ విధంగా నొప్పి వస్తే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కిడ్నీలో రాళ్లు ఉంటే తరచుగా మూత్రం వస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జనకు వెళుతున్నట్లయితే కిడ్నీల విషయంలో వైద్యుడి వద్దకు వెళ్ళవలసిందే. ఈ ఇబ్బందులు ఉంటే కిడ్నీలలో రాళ్ళు ఉన్నట్టే కిడ్నీలలో రాళ్లు ఉంటే మూత్ర విసర్జన సమయంలో కూడా నొప్పిగా ఉంటుంది. ఒక్కోసారి మంట అనుభూతి కూడా కలుగుతుంది. సరిగ్గా మూత్ర విసర్జన కాదు. తక్కువ మూత్రవిసర్జన చేసే పరిస్థితి ఉంటుంది. నిర్లక్ష్యం చేయొద్దు. కిడ్నీలో రాళ్లు మూత్రనాళాల ద్వారా బయటకు వెళుతున్నప్పుడు మూత్రంలో రక్తం కనిపించే అవకాశం ఉంటుంది. కిడ్నీలో రాళ్లతో కలిగే నొప్పి కారణంగా అసౌకర్యం కలుగుతుంది.

డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్ళు తాగొచ్చా.. లేదా?

డయాబెటిస్.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధి అయిన డయాబెటిస్ మన శరీరంలోని అన్ని ఆర్గాన్స్ పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. డయాబెటిస్ బారిన పడినవారు జాగ్రత్త తీసుకోకుంటే తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. డయాబెటిస్ బాధితులూ జాగ్రత్త ముఖ్యంగా డయాబెటిస్ బాధితులు దీర్ఘకాలంలో గుండెజబ్బులను, మూత్రపిండాల వ్యాధులను, నరాల సంబంధిత జబ్బులను, కంటి చూపు కోల్పోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే డయాబెటిస్ బారిన పడినవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతారు. జీవనశైలి మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆహారపు అలవాట్లు కూడా మార్చుకోవాలని చెపుతారు. డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్ళు తాగొచ్చా? డయాబెటిస్ బారిన పడినవారు చాలామంది ఏది తినాలన్నా, ఏది తాగాలన్న విపరీతంగా భయపడతారు. కొంతమంది డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్లు తాగాలన్న భయపడుతూ ఉంటారు. అసలు డయాబెటిస్ బాధితులు కొబ్బరి నీళ్లు తాగవచ్చా? తాగకూడదా అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. డయాబెటిస్ బాధితులు కొబ్బరి నీళ్లు తాగవచ్చు. అయితే రోజుకు ఒకటి నుంచి రెండు కప్పులు కొబ్బరి నీళ్లు మాత్రమే తాగడం మంచిది అంతకంటే ఎక్కువ కొబ్బరి నీళ్లు డయాబెటిస్ బాధితులు తాగకూడదు. షుగర్ కంట్రోల్ లో లేనివాళ్ళు కొబ్బరినీళ్ళు తాగితే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను పెంచి డయాబెటిస్ ను నియంత్రణలో లేకుండా చేస్తుంది. కొబ్బరి నీళ్లు తక్కువ క్యాలరీల పానీయం అయినప్పటికీ టైప్ టు డయాబెటిస్ తో బాధపడే వారికి, రక్తంలో గ్లూకోజ్ నియంత్రణలో లేనివారికి కొబ్బరి నీళ్ళను ఎక్కువగా తాగడం మంచిది కాదని చెబుతారు.కొబ్బరినీళ్లు యాంటీ ఆక్సిడెంట్ లతో నిండి ఉండి, శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడటానికి సహాయ పడతాయి. కానీ డయాబెటిస్ బాధితులు మాత్రం వీటిని మితంగానే తీసుకుంటే మంచిది. ముఖ్యంగా కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం మరియు ఎలక్ట్రోలైట్స్ వంటి పోషకాలు ఉంటాయి. కొబ్బరి నీళ్లలో ఉండే మంచి పోషకాలు అయిన ముఖ్యంగా పొటాషియం రక్తపోటు తగ్గటానికి దోహదం చేస్తుంది. గుండె జబ్బులను నియంత్రిస్తుంది. వ్యక్తి ఆరోగ్య స్థితి, తాగే క్వాంటిటీ ఆధారంగా షుగర్ లెవల్స్ శరీర రోగ నిరోధక వ్యవస్థను కొబ్బరి నీళ్లు మెరుగు పరుస్తాయి. అయినప్పటికీ కొబ్బరి నీళ్లను తాగే విషయంలో డయాబెటిస్ బాధితులు జాగ్రత్తగా ఉండాలి. మధుమేహం ఉన్న వారి విషయంలో వారు కొబ్బరి నీళ్లను తీసుకునే క్వాంటిటీ, వ్యక్తి యొక్క ఆరోగ్య స్థితి పైన ఆధారపడి పరిస్థితి ఉంటుంది. కొబ్బరి నీళ్లు మాత్రమే కాదు ఏ ఆహారం సరే డయాబెటిస్ బాధితులు మితంగా తీసుకుంటేనే మంచిది.

స్పోర్ట్స్ న్యూస్

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్(2026)లో పోటీ చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి రమ్మని చెప్పడం భావ్యం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అలానే డోపింగ్ టెస్టులకు వినేశ్ మిస్ అవ్వడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సెలబ్రిటీ హోదా ఉన్నంత మాత్రాన నిబంధనల మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది. ఒక అథ్లెట్ కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీయలేమని, అందుకే అర్హత పోటీలకు అనుమతి ఇస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది.ఈనెల 30, 31వ తేదీల్లో జరిగే సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ ఫొగాట్ పోటీ పడేందుకు అనుమతినిస్తూ ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను జారీచేసింది. దీనిపై భారత రెజ్లింగ్ సమాఖ్య (చిఈఎ) సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. 'వినేశ్ ఈ దేశాన్ని గర్వపడేలా చేశారు. ఇప్పటికే ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆమెకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి వెళ్లమని చెప్పడం సరైన నిర్ణయం అనిపించుకోదు. ప్రస్తుతానికి ఈ విషయంలో మేం ఏం చేయలేం. ఆమె పోటీల్లో పాల్గొనవచ్చు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌పై వినేశ్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.

గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్.. చండీఘడ్‌లో వర్షం అలర్ట్

చండీఘడ్: గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఇవాళ న్యూ చండీఘడ్ పీసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐపీఎల్ క్వాలిఫయర్2 మ్యాచ్ జరనున్నది. ఆ మ్యాచ్ రాత్రి ఏడున్నరకు ప్రారంభంకానున్నది. అయితే చండీఘడ్‌లో శుక్రవారం రాత్రి వర్షం పడే ఛాన్సు ఉన్నది. ఈ నేపథ్యంలో భారతీయ వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల మధ్య .. చండీఘడ్‌లో వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఉదయం చండీఘడ్ ట్రైసిటీ ప్రస్తుతం చాలా నిర్మలంగా ఉన్నది. సాయంత్రం వరకు వర్షం పడే అవకాశాలు లేవు. కానీ ఇప్పటికే హర్యానాలో చాలా ప్రాంతాల్లో వర్షం పడింది. సాయంత్రం 4 నుంచి 9 వరకు వర్షం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ క్వాలిఫయర్2 మ్యాచ్‌పై సందిగ్ధత నెలకొన్నది. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ రద్దు అయితే అప్పుడు ఐపీఎల్ ఫైనల్లోకి గుజరాత్ టైటాన్స్ ప్రవేశిస్తుంది. నెట్ రన్‌రేట్ ఆధారంగా ఆ ఫలితం తేలనున్నది. ఇక ఆదివారం అహ్మదాబాద్ స్టేడియంలో ఆర్సీబీతో ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే.



అర్జెంటీనా సారథిగా లియోనిల్ మెస్సి.. 2026 ఫిఫా వరల్డ్‌కప్ జట్టు ప్రకటన

న్యూయార్క్: సస్పెన్స్ వీడింది. ఫిఫా వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీ కోసం అర్జెంటీనా జట్టును ప్రకటించింది. స్టార్ ప్లేయర్ లియోనిల్ మెస్సిఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 26 మంది సభ్యులతో కూడిన బృందాన్ని జాతీయ కోచ్ లియోనిల్ స్కాలోని ప్రకటించారు. అయితే రాబోయే వరల్డ్‌కప్‌లో ఆడేది అనుమానంగా ఉన్నట్లు ఇటీవల మెస్సి ప్రకటించాడు. కానీ ఆ సస్పెన్స్‌ను బ్రేక్ చేస్తూ జాతీయ కోచ్ కీలక ప్రకటన చేశారు. దీంతో రికార్డు స్థాయిలో మెస్సి ఆరోసారి వరల్డ్‌కప్ ఆడనున్నాడు. 8 సార్లు బాలన్ డోర్ అవార్డు గెలిచిన మెస్సికే సారథ్య బాధ్యతలను అప్పగించారు.ఖతార్‌లో నాలుగేళ్ల క్రితం జరిగిన వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా టైటిల్‌ను గెలిచిన విషయం తెలిసిందే. అయితే అర్జెంటీనా జట్టులో రియల్ మాడ్రిడ్ ప్లేయర్ ఫ్రాంకో మస్తానటునో పేరు లేదు. జూన్ 11వ తేదీ నుంచి వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీ జరగనున్నది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆ మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నాయి. కన్సాస్ సిటీలో జరిగే తన తొలి మ్యాచ్‌లో అల్జీరియాతో అర్జెంటీనా ఢీకొననున్నది.

ఆటగాళ్ల వివరాలు..

గోల్‌కీపర్స్: ఎమిలియానో మార్టినేజ్, జిరోనిమా రుల్లి, జువాన్ ముసో

డిఫెండర్స్: గొంజాలో మాంటిల్, నాహుల్ మోలినా, లిసాండ్రో మార్టినేట్, నికోలస్ ఒటమెండి, లియోనార్డో బాల్డేడి, క్రిస్టియానా రొమారియో, ఫకుండా మెదీనా, నికోలస్ తగ్లియాఫికో

మిడ్‌ఫీల్డర్లు: లియాండ్రో పరేడ్స్, రోడ్రిగో డీ పాల్, ఎక్స్‌కుయల్ పాలేసియస్, ఎంజో ఫెర్నాండేజ్, అలెక్సిస్ మాక్ అలిస్టర్, జియోవాని లో సెల్సో, వాలెంటినా బార్కో

అటాకర్స్: లియోనిల్ మెస్సి, నికోలస్ పాజ్, థియాగో అల్మడా, నికోలస్ గొంజాలెజ్, జులియన్ అల్వరేజ్, గులియానో సిమోని, లౌతారో మార్టినేజ్, జోస్ మాన్యువెల్ లోపేజ్

వైభవ్‌కి దిష్టి తగలకుండా చూసుకోండి: అశ్విన్

వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం ఈ పేరు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ యువ సంచనలం ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారిస్తున్నాడు. బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి... త్రుటిలో ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఈ నేపథ్యంలో వైభవ్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా టీమిండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. వైభవ్‌కు దిష్టి తగలకుండా చూసుకోవాలని అతడి తల్లిదండ్రులకు సూచిస్తూ సరదాగా వ్యాఖ్యానించాడు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ మానసిక పరిపక్వతపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.

ముంబై కెప్టెన్‌లో మార్పు.. రోహిత్ చెప్పిన ప్లేయర్‌కే పగ్గాలు!

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన దారుణంగా ఉన్న సంగతి తెలిసిందే. పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండో స్థానంలో ఉంది. ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబై నుంచి ఇలాంటి ఆటతీరును ఫ్యాన్స్ ఆశించలేదు. చాలా మంది స్టార్ ప్లేయర్లున్నా ముంబై జట్టుకు ఆశించిన స్థాయిలో విజయాలు దక్కలేదు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్య తీరు వల్లేనని ఫ్యాన్స్ కూడా విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్ సారథ్యం నుంచి పాండ్య వైదొలుగుతాడని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా మరొక అంశం నెట్టింట చక్కర్లు కొడుతోంది. రోహిత్ శర్మ చెప్పిన ప్లేయర్‌కే ముంబై కెప్టెన్సీ బాధ్యతలు దక్కే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.'రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ ఐదు టైటిళ్లను సొంతం చేసుకుంది. కానీ, రెండేళ్ల క్రితం రోహిత్ వారసుడిగా హార్దిక్ పాండ్యను ముంబై యాజమాన్యం నియమించింది. ఇక అప్పటి నుంచి ఎంఐ జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. దీంతో వచ్చే సీజన్‌కు కొత్త సారథిని నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో చేసిన పొరపాట్లను ముంబై సరిచేసుకొనేలా నిర్ణయం తీసుకోనుంది. రోహిత్ మళ్లీ సారథిగా రాడు. కానీ, కొత్త కెప్టెన్‌కు అతడి మద్దతు తప్పనిసరిగా ఉండాలి' అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.'హార్దిక్ పాండ్య వచ్చే సీజన్‌లో జట్టు మారాలని భావిస్తున్నాడు. కేవలం సారథ్యం మాత్రమే కాకుండా.. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకోనున్నాడు. ఎవరైనా ఏదైనా కంపెనీలో మేనేజ్‌మెంట్‌తో మంచి వాతావరణం లేనప్పుడు ఏం చేస్తారు? ఇప్పుడు పాండ్య పరిస్థితి కూడా ఇంతే. కాబట్టి ముంబై ఇండియన్స్ కెప్టెన్ మార్పు జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి' అని ముంబై క్రికెట్ వర్గాలు తెలిపాయి.

ప్రశాంతత కావాలని అనిపించినప్పుడల్లా కార్టూన్లు చూస్తాను: వైభవ్

రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు క్రికెట్ ప్రపంచంలో మార్మోగుతోంది. ఐపీఎల్ 2026లో అతడు తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంటున్నాడు. సీజన్ ప్రారంభం నుంచి ఇటీవల జరిగిన ఎలిమినెటర్ మ్యాచ్ వరకు వైభవ్ పలు అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడి.. పలు రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 15 ఏళ్ల పిల్లాడు ఈ స్థాయిలో ప్రదర్శన చేయడంపై క్రికెట్ దిగ్గజాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్యాట్ కమిన్స్ , జస్ప్రీత్ బుమ్రా , జోష్ హేజిల్‌వుడ్ వంటి స్టార్ బౌలర్లపై విజయం సాధించినప్పటికీ, అతడు ఒక పసివాడిలాగే తన గదిలో కార్టూన్లు చూడటానికి ఇష్టపడతాడట. ఈ విషయాన్ని ఈ చిచ్చర పిడుగే స్వయంగా వెల్లడించాడు.తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్ వేదికగా వైభవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లపై విజయం.. గంట లేదా రెండు గంటల పాటు టెలివిజన్ ముందు గడిపే సమయం ఇచ్చేంత ప్రశాంతత తనకు ఇవ్వదని తెలిపాడు. 'రెండు, మూడేళ్ల క్రితం నేను ఇంట్లో ఉండి మ్యాచ్‌లు ఆడేటప్పుడు లేదా ప్రాక్టీస్ చేసేటప్పుడు ఖాళీ సమయం దొరికినప్పుడల్లా కార్టూన్లు చూసేవాడిని. అవి నాకు చాలా నచ్చేవి. ఇప్పుడు కూడా, నాకు విశ్రాంతి లేదా ప్రశాంతత కావాలని అనిపించినప్పుడల్లా కార్టూన్లు చూస్తాను. నా గదిలో హాయిగా కూర్చుని నచ్చిన కార్టూన్లు చూస్తాను. అలా చూడటం నాకు చాలా బాగుంటుంది. అలానే ఇంటిని గుర్తు చేస్తుంది' అని వైభవ్ వెల్లడించాడు.ఇటీవల జరిగిన ఎలిమినేటర్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌పై 29 బంతుల్లో 97 పరుగులతో వైభవ్ పెను విధ్వంసం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇవాళ(శుక్రవారం) క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌లో కూడా తన ఫామ్‌ను కొనసాగించాలని ఈ చిచ్చర పిడుగు ఉవ్విళ్లూరుతున్నాడు.

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్(2026)లో పోటీ చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను (ఎతినివబష్ట్ర ఖష్ట్రనీణజీబి) వెనక్కి రమ్మని చెప్పడం భావ్యం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అలానే డోపింగ్ టెస్టులకు వినేశ్ మిస్ అవ్వడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సెలబ్రిటీ హోదా ఉన్నంత మాత్రాన నిబంధనల మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది. ఒక అథ్లెట్ కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీయలేమని, అందుకే అర్హత పోటీలకు అనుమతి ఇస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది.ఈనెల 30, 31వ తేదీల్లో జరిగే సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ ఫొగాట్ పోటీ పడేందుకు అనుమతినిస్తూ ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను జారీచేసింది. దీనిపై భారత రెజ్లింగ్ సమాఖ్య (చిఈఎ) సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. 'వినేశ్ ఈ దేశాన్ని గర్వపడేలా చేశారు. ఇప్పటికే ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆమెకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి వెళ్లమని చెప్పడం సరైన నిర్ణయం అనిపించుకోదు. ప్రస్తుతానికి ఈ విషయంలో మేం ఏం చేయలేం. ఆమె పోటీల్లో పాల్గొనవచ్చు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌పై వినేశ్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.

కరుప్పు..మొదటి హీరో విజయే

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాజకీయాల్లోకి వెళ్లేముందు ఆయన చివరి చిత్రంగా 'కరుప్పు' సినిమాను చేయాల్సిందని.. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవడంతో, ఈ అవకాశం హీరో సూర్యను వరించిందని దర్శకుడు ఆర్జే బాలాజీ తెలిపాడు. విజయ్ రాజకీయాల్లోకి వచ్చే ముందు ఎలాంటి సినిమా చేయాలనే దానిపై తాము రెండు మూడు సార్లు సమావేశమై చర్చించామని బాలాజీ చెప్పారు. అయితే విజయ్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నా, ఆయన చెప్పిన కారణాలు సమంజసంగానే ఉన్నాయని, ఆయన నిర్ణయాన్ని తాను గౌరవించానని తెలిపారు. అంతేకాదు, కథా చర్చల సమయంలో విజయ్ అడిగిన సరైన ప్రశ్నలే స్క్రిప్ట్‌ను మరింత మెరుగు పరచడానికి సహాయపడ్డాయని, అందుకే సినిమా ప్రారంభ క్రెడిట్స్‌లో విజయ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపానని బాలాజీ పేర్కొన్నారు. ఆ తర్వాత నిర్మాతల కోరిక మేరకు ఈ కథను సూర్యకు వినిపించగా, ఆయనకు బాగా నచ్చి కొన్ని మార్పులు సూచించారు. అలా సూర్య హీరోగా 'కరుప్పు' సినిమా పట్టాలెక్కింది. తమిళ గ్రామదేవుడు 'కరుప్పుసామి'.. అవినీతిపై పోరాడేందుకు ఒక లాయర్ అవతారంలోకి మారే ఫాంటసీ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కింది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం మే 15, 2026న థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. సినిమా చూసిన తర్వాత ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా చిత్రబృందాన్ని ఫోన్ చేసి అభినందించడం విశేషం.

సందీప్ సినిమాల్లో హీరోయిన్లది భావోద్వేగ పాత్ర

స్పిరిట్‌లోనూ అదే కనిపిస్తుందనన్న దర్శకుడు హేమంత్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా ప్రముఖ దర్శకుడు హేమంత్ మధుకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రల గురించి మాట్లాడిన హేమంత్ మధుకర్.. ఆయన సినిమాల్లో కనిపించే రొమాంటిక్ సన్నివేశాలను చూసి హీరోయిన్లకు కేవలం గ్లామర్ పాత్రలే ఉంటాయని అనుకోవడం తప్పని అన్నారు. సందీప్ తన కథల్లో మహిళా పాత్రలను చాలా బలంగా, భావోద్వేగాలకు దగ్గరగా రాస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'అర్జున్ రెడ్డి'లో శాలినీ పాండే పోషించిన ప్రీతి పాత్రను, అలాగే 'యానిమల్'లో రష్మిక మందన్న చేసిన గీతాంజలి పాత్రను ఉదాహరణగా చెప్పారు. ఆ పాత్రలు కేవలం హీరోకు జోడీగా మాత్రమే కాకుండా కథలో కీలకమైన భావోద్వేగ బలాన్ని ఇచ్చాయని అన్నారు. త్రిప్తి దిమ్రి ఎంపికపై కూడా హేమంత్ స్పందించారు. నటీనటుల మధ్య పోలికలు పెట్టడం సరికాదని, ప్రతి పాత్రకు తగిన నటుడిని లేదా నటిని దర్శకుడు ఎంపిక చేస్తాడని చెప్పారు. 'స్పిరిట్'లోని పాత్రకు త్రిప్తి దిమ్రి పూర్తిగా సూట్ అవుతుందని భావించి సందీప్ ఆమెను ఎంపిక చేశారని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమాలో త్రిప్తి నటన ప్రేక్షకుల అంచనాలను మించేలా ఉంటుందని హేమంత్ మధుకర్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే 'యానిమల్' సినిమాతో త్రిప్తి దిమ్రికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'స్పిరిట్'లో నటించడం ఆమె కెరీర్‌లో మరో కీలక మలుపుగా మారనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక 'స్పిరిట్' సినిమా విషయానికి వస్తే.. ఇది పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సందీప్ రెడ్డి వంగా స్టైల్‌లో యాక్షన్, ఎమోషన్, ఇంటెన్స్ డ్రామాతో ఈ సినిమా రూపొందనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం.

సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్

24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకోచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపిక్‌లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకోచ్చింది. ఇక సుస్మితా సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది. 'కర' సినిమాలో ధనుష్ తనదైన స్టైల్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. హీస్ట్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను మిళితం చేస్తూ దర్శకుడు విఘ్నేష్ రాజా కథను రూపొందించారు. అయితే కథనం నెమ్మదిగా సాగడం, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రంలో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. ధనుష్‌తో ఆమె కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రముఖ నటులు నూరజ్ వెంజరామూడు, కేఎస్ రవికుమార్, జయరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు

జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ముఖ్యంగా థ్రిల్లింగ్ సన్నివేశాల్లో ఆయన సంగీతం సినిమాకు మరింత ఉత్కంఠను తీసుకువచ్చింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**